

ఈస్టరు శుభాకాంక్షలు

# ఆయన ఇక్కడ లేడు, తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు

మత్తయి 28:6

ఏప్రిల్ 2011

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక

ఏలూరు, కర్మేల్ బైబిల్ కాలేజి. దైవజనులు రెవ. డా॥ ఎబినేజర్ శాస్త్రి గారి ద్వారా దేవుడు ఎంతో మంది యువతీయువకులను దైవసేవ కోసం సిద్ధం చేస్తున్నారు. నశించే ఆత్మలకు సువార్తనందించి, మారుమూల ప్రాంతాలలో దేవుని సంఘాలు ఏర్పరచి దేవుని రాజ్యాన్ని విస్తరింప చేయాలనే దృఢసంకల్పంతో ఈ యువదైవసేవకుని ద్వారా దేవుడు చేయిస్తోన్న ఈ దివ్యమైన పరిచర్యకోసం మనమందరమూ దేవునికి స్తోత్రాలు చెల్లించాలి, ప్రార్ధించాలి. 2011 మార్చి 19వ తేది జరిగిన 4వ సం॥రపు గ్రాడ్యుయేషన్ సర్వీస్ జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా మన సంపాదకులు డా॥ దేవసహాయం దండల గారిని ఆహ్వానించారు. గ్రాడ్యుయేట్స్ అయిన వారు ప్రభువును ప్రాణాధికంగా ప్రేమించటం వలన సేవలో సంతోషంగా ముందుకు సాగుతారని చెప్పారు. అనేకమంది దైవజనులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభువును మహిమపరిచారు.


CBC B.TH GRADUATES WITH PRINCIPAL REV. DR. EBENEZER SASTHRY AND TEACHERS


DR CHRISTOPHER BODA ADDRESSING


DR DEVASAHAYAM ADRESSING


GROUP CBC GRADUATES


COMMENCEMENT EXCERSISES BY DR. EBENEZER SASTHRY

## వాలంటీర్స్ కావలెను

ఈస్టర్ రోజు జరిగే సేవకు ఏప్రెల్ 24వ తేది రాత్రి వీధుల్లో పడుకుని ఉన్న మిక్కిలి అల్పులైన పేదవారికి, దేవుని వాక్యం సెలవిచ్చేట్టు ఆకలిగొన్న వారికి ఆహారం అందించనున్నాము. దాదాపుగా ఒక వెయ్యి చికెన్ బిర్యాని ప్యాకెట్లు, మంచి నీళ్ల ప్యాకెట్లు అందిస్తూ వారి కోసం ప్రార్ధిస్తూ రాత్రి 10 గం. నుండి ఉదయం 5 గంటల వరకూ ఈ సేవ కొనసాగుతుంది. పాఠకులు ఈ ప్రత్యేకమైన సేవ కోసం ప్రార్ధించాలని, దేవుడు మిమ్మును ప్రేరేపిస్తే ఈ సేవలో ఆర్ధికంగా సహకరించాలని మనవి.

అలాగే ఈ సేవలో పాల్గొనటానికి వాలంటీర్స్ కావలెను. ఆసక్తిగలవారు 9490 11 33 00 సెల్ ఫోన్‌కు సంప్రదించాలని మనవి.

**స్పందన, ఇ.యస్.ఐ హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ - 4**

ఈస్టర్ ప్రత్యేక సంచిక

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక

35 సంవత్సరాలుగా దేవుని అపార కృపలో 1976 - 2011

*The largest circulated Telugu Christian monthly since 35 years*

ఏప్రిల్ 2011 సంపుటి 35 సంచిక 4



వ్యవస్థాపకులు

**ఆచార్య ఆరార్కే మూర్తి**

ప్రచురణకర్త, సంపాదకులు

**డా॥ దేవసహాయం దండల**

గౌరవ సలహాదారులు

**ప్రొఫెసర్ గుజ్జర్లమూడి కృపాచారి**

సహకారం

**పాస్టర్ పి. సురేశ్ బాబు**

సంపాదక వర్గం

**బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, బ్రదర్ ఆర్. ఎలూ్జై, రెవ. కె. జాన్ మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్**

సహాయ సంపాదకులు

**బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్**


## ఈ సంచికలో..


| | |
|---|---|
| తగ్గింపు | 6 |
| సిలువ విలువ | 8 |
| ఆత్మబలం | 10 |
| మరణమైన మరణం | 12 |
| క్షమాపణ | 14 |
| నిజ స్నేహితుడు | 16 |
| సిలువను మోసిన క్రీస్తు | 18 |
| అమూల్య వాక్కు | 22 |



మా అడ్రస్

**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**

51-4-12, ఇ.ఎస్.ఐ హాస్పటల్ రోడ్,

గుణదల, విజయవాడ - 520 004,

ఫోన్ : 0866- 2456547,

మొబైల్: 9490 11 3300/ 994 833 5222

*E-mail: spandana1976@gmail.com*


### స్పందన ఆఫీసుకు రావాలంటే...

విజయవాడలో, గుణదల సెంటర్ నుండి ఇ.యస్.ఐ హాస్పటల్ రోడ్‌లో ఉన్న పాత పంచాయితి ఆఫీసు సెంటర్‌కు రావాలి. ఇయస్ఐ హాస్పటల్ రోడ్డులో ఉన్న దేవాలయం, ప్రక్కనే ప్రగతి నివాస్ అపార్ట్‌మెంట్స్ ఉంటుంది. మొదటి అంతస్థులో రెండో అపార్ట్‌మెంట్

**ఆఫీసు సమయం ఉ॥ 10 నుండి సా॥ 5 గం.**

### చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాల్లో |
|---|---|---|
| 1 సంవత్సరం | ₹ 150 | $ 20 |
| జీవిత సభ్యత్వం | ₹ 2000 | $ 200 |
| పోషక సభ్యత్వం | ₹ 150 (ప్రతినెల) | $ 20 |

#### ప్రత్యేక మనవి

వాస్తవానికి ఒక్కో చందాదారునికి సుమారుగా రు.200/- కంటే ఎక్కువ ఖర్చవుతుంది. అందరికీ అందుబాటులో ఉండాలని సం. చందా రు.150 గానే ఉంచాము. పరిచర్య అభివృద్ధి కోసం ప్రార్థించి, ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ సేవా కానుకలు పంపాలని మనవి. కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన **(SPANDANA)** పేరు మీద మా అడ్రస్‌కు పంపాలి. మీ కానుక అందిన వెంటనే స్పందన ఆఫీసు నుండి ఉత్తరం రాస్తాము.

అకౌంట్ పేరు "స్పందన" (SPANDANA)

ఆంధ్రాబ్యాంక్, గుణదల (బ్రాంచ్), విజయవాడ
ఆన్‌లైన్ అకౌంట్ నం. 015810100016691

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రామవరప్పాడు (బ్రాంచి), విజయవాడ
ఆన్‌లైన్ అకౌంట్ నం. 31541230212


Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA** Printed at **Spandana Offset Printers**, Suryaraopet, VJA-2. Ph:2430148, For Spandana Graphics & Published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.

# స్పందన ఆర్థిక నిధులు



ఆ మధ్యన నాతో ఓ పాస్టరు గారు మాట్లాడుతూ 'స్పందన పత్రికలో మీకున్నట్టు మాకు నిధులు లేవండి' అన్నాడు. స్పందన పెద్ద సైజులో ప్రింట్ కావటం, మల్టీకలర్‌లో ప్రింట్ చేయటం వలన ఆయన అలా అనుకుంటున్నాను అని వివరణ ఇచ్చాడు. చాలా మంది ఇలాంటి అపోహనే కలిగివున్నారని నేను అర్థం చేసుకుంటున్నాను. చేతినిండా డబ్బుండి పత్రిక పెద్ద సైజులోను, మల్టీకలర్‌లోనూ ప్రింట్ చేయటం లేదు కాని దేవుని పని ఉన్నతంగా, నంబర్ ఒన్‌గా చేయాలని ఆశ, విశ్వాసం మాత్రం బోలెడంత గుండెల నిండా ఉన్నది. ఆదివారం దిన పత్రికతో వచ్చే సండే స్పెషల్ చూచినప్పుడల్లా, వారానికి ఒకసారి లోకవిషయాలతో కూడిన ఇంత మంచి పత్రిక లోకస్తులు ప్రింట్ చేస్తూ ఉంటే సజీవ దేవుణ్ని ఆరాధిస్తూ, ఈ సర్వలోక మహిమ, అందలి ఐశ్వర్యమంతా మా దేవునిదే అని చెప్పుకునే మన మాటలకు తగ్గట్టు మన ఈ స్పందన మాస పత్రిక ప్రచురణ ఉండాలని మా ఆశ. త్వరలోనే మామూలు మార్కెట్‌లో అంటే బస్ స్టేషన్, రైల్వేస్టేషన్, బుక్ స్టాల్స్‌లో స్పందన మాస పత్రిక డిస్‌ప్లే కావాలని ఆశిస్తున్నాను, ప్రార్థిస్తున్నాము. మీరూ మాతో కలిసి విశ్వాసంతో ప్రార్థించండి.

ఒక్కమాట, అంత తేలిగ్గా ఈ స్థితికి మనం రాలేదు. చాలా కాలంగా పత్రిక తెప్పించుకుంటున్న పాఠకులకు ప్రారంభంలో పత్రిక ఏ విధంగా ప్రింట్ చేయబడేదో తెలుసు! ఆర్థిక కారణాలను బట్టి రెండు నెలలకు ఒక సారి బ్లాక్‌లో ప్రింట్ చేసి పత్రిక పంపిన సందర్భాలు కూడా ఈ సేవలో ఉన్నాయి. ప్రతి పరిస్థితుల్లో ఆర్థిక గడ్డు సమస్యల్లో మాకు చేయూతగా నిలిచిన మా పాఠకులు ఎంతేని అభినందనీయులు. వాస్తవానికి సుమారుగా 200 నుండి 250 వరకూ ఒక్కో చందాదారునికి పడుతుంది. అయితే పత్రిక అందరికీ అందుబాటులో ఉండాలని సం॥ చందా కేవలం రు. 150 గానే ఉంచాము. 150 తీసుకునే బజారుకు వెడితే ఈ రోజున ఏం కొనగలమో మనందరికీ బాగా తెలుసు. కాని కేవలం 150 చెల్లించటం వలన సం॥ పాటు ప్రతి నెలా దేవుని వాక్యాన్ని పోస్టులో మీ ఇంటికి రావటం ఆశీర్వాదం కాదంటారా? చాలా మంది 150 కంటే తక్కువ పంపిస్తారు, అయినా వారికి కూడా స్పందన పంపిస్తున్నాము. అయితే, మరో వైపు స్పందన సేవను ప్రేమించి అనేకమంది వారి చందాకు మించి కానుక పంపిస్తుంటారు అంతే కాదు ఈ పరిచర్యను ప్రేమించే ప్రింటింగ్ ప్రెస్‌ల అధినేతలు కొందర్ని దేవుడు మనకు బహుమానముగా ఇచ్చాడు. చాలా సం॥రాలు అరుణోదయ ప్రింటింగ్ సంస్థల అధినేత ప్రభువును బట్టి నాకు ప్రియమైన అంకుల్ గారు యస్వీ శేషగిరిరావు గారు చాలా కాలం ఈ పత్రికను ప్రింట్ చేసి ఇచ్చారు. గత ఏడెనిమిది సం॥రాలుగా మా తమ్ముడు స్పందన ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అధినేత బ్రదర్ డేవిడ్ దండల ఈ పత్రికను సుందరంగా ప్రింట్ చేసి ఇస్తున్నాడు. ఈ ప్రియుల వ్యాపారాలను దేవుడు సమృద్ధిగా దీవిస్తున్నారు. ఇంతకూ నేచెప్పొచ్చేదేమంటే, రోమా 8.28 ప్రకారం దేవుణ్ని ప్రేమించే వారికి సమస్తమూ సమకూడి మేలుకరంగా జరుగుతాయి. స్పందన బ్యాంకు అకౌంట్ ప్రతి నెలా చివరకు కాళీ అవుతుంటుంది. 'ప్రభూ, మీరే మా ఆర్థిక నిధి' అంటూ ప్రభువు పాదాలు పట్టుకుని ప్రార్థిస్తాము. అద్భుతమైన విధానంలో ప్రతినెలా పేపరుకు, తదితర ఖర్చులకు, సిబ్బంది ఆర్థిక సహకారము, లిటిల్ ఏంజల్ హోం, సేవా ఖర్చులు, అవసరతో ఉన్న అనేకమందికి సహకరించటానికి దేవుడే మా ప్రతి అవసరత తీరుస్తున్నాడు. దేవునికి స్తోత్రాలు. సహకరిస్తున్న మీకు మా ప్రత్యేక అభినందనలు. దైవజనులు ఆచార్య ఆరార్కె గారు ఎప్పుడూ ఒక మాట అనే వారు. ప్రభువు రాకడ వరకూ ఈ పత్రికా పరిచర్య కొనసాగాలి. వారి ఆశ, ఆశయాల మేరకు ప్రభువు రాకడ పర్యంతరమూ ఈ పని ప్రభువు మహిమ కోసమే జరిగిస్తాము. దేవునికి స్తోత్రాలు.

## ఆణిముత్యాలు

**యే**సురక్త ప్రోక్షణను అనుభూతి పూర్వకంగా స్వీకరించటానికి పిలువబడ్డాము. ఏర్పరచుకొనబడ్డాము. అవిధేయుల మీద యేసురక్తం పనిచెయ్యదు. పస్కా నియమం ఇదే. హిస్సోపు కుంచె-పళ్ళెంలోని రక్తంలో దాన్ని ముంచి ద్వారబంధాల పై కమ్మి, రెండు నిలువు కమ్ములకు పూయాలి. ఆ ఇంట్లో నుంచి ఎవరూ ఇంటి ద్వారము దాటి బయటికి వెళ్ళకూడదు. యేసే మన పస్కాబలి. ఆయన వెలుగులో ఉన్న ప్రకారము మనము కూడా వెలుగులో నడిస్తే మనము అన్యోన్య సహవాసము గలవారమై ఉంటాము. యేసురక్తం ప్రతిపాపము నుండి మనలను పవిత్రులను చేస్తుంది. ఇది ఎడతెగని ప్రక్రియ. క్షణక్షణమూ మనలో కొనసాగుతుంది. మనలో ప్రవర్తిల్లే పరిశుద్ధ ఉద్యమమిది. 1.యోహాను 1.7. దేవుడు మనకిచ్చిందాన్ని ఆయన కాపాడతాడు. ఆ మాటకొస్తే నేనే ఆయన ఆస్తిని. ఆయన నన్ను కాపాడతాడు. నాకు కలిగిదంతా ఆయనదే. ఆయన ఇచ్చిందే క్రైస్తవ నీతి. యేసు పునరుత్థానం మీద ఆధారపడి ఉంది. ఇకను జీవించేవాడను నేను కాను. క్రీస్తు నాయందు జీవిస్తున్నాడు. విశ్వాసులందరూ సిలువవేయబడి జన్మించినవారు. క్రీస్తుతో కూడా సిలువ వేయబడి తిరిగి లేచాము గనుక మనం చచ్చి బతికిన వాళ్ళం. నూతన జీవం, క్రీస్తు పునరుత్థాన జీవం. పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చి నిన్ను లోబరచుకున్నప్పుడు అదే నీ శక్తి.

క్రీస్తునందు భవదీయుడు - **ఆరార్కె**

## ఈ మాసం పాట

- ఆచార్య ఆరార్కె

**విత్తనం చావాలి వత్తి కాలాలి**
**విరిగి నలగాలి స్వార్ధము నశించాలి**
**పాపాలు పోవాలి పాతవి గతించాలి**

**లేనిచో యేసు నీలోన లేడోయి**
**అట్లు కాకున్నచో యేసు నీవాడు కాడోయి.**

**బాధలో ఆనందభరితులవ్వాలి**
**సిలువలో ఆత్మ సంచలనమొందాలి**
**పాప దాస్యము బాసి ప్రభువు కాడిని మోసి**
**సైతాను నెదిరించి సాగిపోవాలి**

**లేనిచో యేసు నీలోన లేడోయి**
**అట్లు కాకున్నచో యేసు నీవాడు కాడోయి.**

**ధనకాంక్ష పోవాలి జనహితము కోరాలి**
**త్యాగమై సజీవయాగమైపోవాలి**
**లోకమర్యాదలు లుప్తమైపోవాలి**
**రూపాంతరము పొంది వెలగాలి మెలగాలి**

**లేనిచో యేసు నీలోన లేడోయి**
**అట్లు కాకున్నచో యేసు నీవాడు కాడోయి.**

# మనలో మాట....

క్రీస్తునందు మా ప్రియ పాఠకులకు, **మరణమును జయించి మృతులలోనుండి లేచిన గొర్రెల గొప్ప కాపరి** యేసు క్రీస్తు శుభనామమున మీకందరికీ వందనాలు. ప్రతి నెలా స్పందన ద్వారా మిమ్ముల్ను పలుకరించే ఈ సమయం కోసం దేవునికి వందనస్తుడను. మరో సం॥ ఈస్టరును మన జీవితాల్లో ప్రభువు ప్రసాదించారు. క్రిస్మసు, ఈస్టరు పండుగల తేదీలను బైబిలు ధృవీకరించదు. మనం తేదీలను ఆరాధించం గాని ఆయా సత్యాలను జ్ఞాపకం చేసుకుని ప్రభువును స్తుతిస్తాము.

**త్యాగపూరిత మరణం**

క్రీస్తును మన స్వరక్షకునిగా నమ్ముకున్న మనం సిలువ మీద మన కోసం ఆయన చేసిన త్యాగాన్ని బట్టి ఉత్సహించడం ఎన్నడూ మానకూడదు. క్రీస్తుతో పాటు ఆయన మరణ, భూస్థాపన, పునరుత్థానములలో మనలను సమంగా ఎంచుకోవడంలోని పునరుత్థాన వాస్తవం మన ప్రతి ఉదయకాలంలో **కృతజ్ఞతతో నింపి**, దినమంతా **ఆశ్రయమిచ్చి**, రాత్రివేళ మనం **విశ్రమించే** తలదిండుగా వుండాలి.

యేసయ్య ఈ లోకంలో జీవించిన కాలమంతా పరస్పర వ్యతిరేకమైన అంశాలు కొట్టవచ్చినట్టుగా కనిపించేవి. ఆయన వ్యక్తిత్వం సంపూర్ణ మానవత్వాన్ని మాత్రమే కాకుండా పరిపూర్ణ దైవత్వాన్ని కూడా ప్రతిభింబించింది.

**జీవాహారమైన** యేసయ్య తన సేవను **ఆకలితో** ప్రారంభించాడు. **జీవజలమైన** ఆయన **దాహముతో** తన సేవను ముగించాడు. క్రీస్తు ప్రభువు ఓ మానవుని వలె **ఆకలి అనుభవించినా** దేవుని వలె **ఆకలితో వున్న** వారికి **ఆహారమిచ్చాడు.** ఆయన ఎంతో **అలసిపోయాడు,** అయినా ఆయనే **మన విశ్రాంతి.** అపవాది అని పిలువబడ్డాడు కాని ఆయనే దయ్యాలను వెళ్ళగొట్టాడు. ఆయన **ప్రార్థించాడు గనుక** మన **ప్రార్థనలు వింటాడు.** ఆయన **దుఃఖించాడు** గనుక మన **కన్నీరు తొలగిస్తాడు.** ఆయన 30 వెండి నాణాలకు అమ్మబడ్డాడు అయినా ఆయన పాపులను విమోచించగలిగాడు. **వధకు తేబడిన గొర్రెపిల్ల** వలె బలి అయ్యాడు. అయినా **యేసయ్య గొర్రెల కాపరియై** ఆయన తన జీవాన్ని మనకిచ్చాడు. ఆయన మరణించడం ద్వారా మరణాన్ని జయించాడు. మృత్యుంజయుడై మూడవదినాన లేచాడు.

**సిలువ దేవుని శక్తి. 1 కొరింధి 1:18**

**సిలువ భక్తుల అతిశయం. గలతి 6:14**

**సిలువ సమాధాన కారణం. ఎఫెసీ 2:16, కొలస్సీ 1:20**

**సిలువ విధేయతకు, హెచ్చింపుకు గుర్తు.**ఫిలిప్పి 2:8-9

**సిలువ ద్వారా క్షమాపణ - విజయం.**కొలస్సీ 2:13-15

**సిలువ ద్వారా సింహాసనం.**హెబ్రీ **12:2;** ప్రక **3:21**

ఈ విశ్వాసానికి సార్వభౌమాధికారియైన యేసు మన పాపాలకు విడుదల దయచేయడానికి దైవమానవుడయ్యాడు. అయితే ఓ రోజు రాజాది రాజుగా తిరిగి రానైయున్నాడు. మరొక ఈస్టరు మనలను దాటిపోకమునపు అపొ.పౌలుకు కలిగిన కోరికను మనం కూడా కలిగివుందాము "ఏ విధముచేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని....".

యేసయ్య రక్తం- గెత్సెమనేలో ఆయన చెమట రక్తపు బిందువులవలె కారుతున్నప్పటినుండి ఆయన చనిపోయిన తరువాత ప్రక్కలో బల్లెముతో పొడిచినపుడు రక్తము, నీరు వచ్చింది. ఆయన మనకోసం తన రక్తమంతా కార్చాడు. 1 యోహాను 1. 9 ప్రకారం మన ప్రతి పాపాన్ని పరిహరించి మనల్ను పవిత్రులను చేస్తుంది. **పాపక్షమాపణ.**

యేసయ్య మనకోసం ఎన్నో దెబ్బలు అనుభవించాడు. యెషయ 53.5 ఆయన పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుతున్నది. **స్వస్థత.**

యేసయ్య మన కోసం ముళ్ళకిరీటాన్ని ధరించాడు. ముళ్ళు శాపానికి గుర్తు. మన జీవితాల్లో, వంశాల్లో ఉన్న ప్రతి శాపాన్ని యేసయ్య పరిహరిస్తాడు. **శాప విముక్తి.** ఆమెన్, హల్లెలూయా!

ప్రభువు సేవలో మీ సోదరుడు - **దేవ**

# యేసు రక్తము చిందించిన ఏడు స్థలాలు

**1. చెమట రక్తంగా మారింది**

ఆత్మలో ఎంతో వేదన చెందాడు, ఎంత వేదన అంటే ఆయన రక్తనాళాలు చిట్లిపోయి స్వేదరంధ్రాల్లోనుండి రక్తపు బిందువు ప్రవించాయి. ఏదెను తోటలో ఆదాము తన అధికారాన్ని సైతానుకు ధారాదత్తం చేశాడు. మన ప్రభువు ఆ అధికారాన్ని తిరిగి మనకు కట్టబెట్టటానికి గెత్సెమనే తోటలో వేదనతో మనకోసం రక్తాన్ని కార్చాడు.

లూకా 22.44

**2. ఆయన పొందిన దెబ్బల చేత**

బైబిలు చరిత్ర ప్రకారం ఆయన 39 కొరడా దెబ్బలు మన కోసం అనుభవించాడు. నేటి సైన్సు ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 39 రోగాలున్నాయని వైద్యశాస్త్రం చెబుతోంది. మన రోగాలకు స్వస్థతగా ఆయన దెబ్బలు తిన్నాడు, గాయపరచబడ్డాడు.

యెషయా 53.5



**3. నలుగకొట్టబడ్డాడు**

(చర్మం క్రింద నరాలన్నీ చిట్లిపోయి రక్తం ప్రవించింది) – ఆయన శరీరంలోపల నరములు చిట్లి చిందిన రక్తం మన అపరాధాలకోసం. (ఒక మనిషి స్వభావం ద్వారా మనకు బలహీనతను స్వాస్థ్యంగా అందుకున్నాము) యేసయ్య మన అపరాధాలకోసం వెల చెల్లించాడు, కాబట్టి మన బలహీనతలను మన పిల్లలకు వంశపారపర్యంగా ఇవ్వము.

యెషయ 53.5

**4. ముళ్ల కిరీటము**

ఆయన తలమీద ముళ్ల కిరీటం పెట్టారు. ఆది కాండంలో ఈ ముళ్లను గురించి చదువుతాము. శాపానికి ప్రతిగా ఈ ముళ్లు వచ్చాయి. మానవుడు అనేక శాపాలకు గురవుతున్నాడు. చాలా మంది జీవితాల్లో పేదరికం రావడానికి కారణం శాపమే!

ఆదికాండం 3.19

**5. చేతులలో మేకులు**

సిలువలో ఆయన చేతుల్లో మేకులు దించినపుడు ఆయన చేతుల్లోనుండి రక్తం కారింది. చేతుల్లోనుండి రక్తం కారటం ద్వారా ఆదాము పోగోట్టిన అధికారాన్ని తిరిగి మన హస్తగతం చేశాడు ప్రభువైన యేసు క్రీస్తువారు. ఆయన నామోచ్ఛరణలో మనకు అధికారం ఉన్నది.

గలతి 3. 4–5.

**6. కాళ్లలో మేకులు**

సిలువలో ఆయన కాళ్లకు మేకులు దించినపుడు ఆయన కాళ్లలోనుండి రక్తం కారింది. మన ప్రభువు మనకు సమాధానముకోసం వెల చెల్లించాడు. ఆయన మనలను ఎన్నడూ విడువడు, ఎడబాయడు అని వాగ్దానమిచ్చాడు.

ద్వితి కాం. 31.6

**7. పక్కలో బల్లెం గుచ్చబడింది**

ఆయన తన ప్రక్కనుండి రక్తాన్ని కార్చాడు. బల్లెముతో పొడిచినపుడు ముందు రక్తము, ఆ తరువాత నీరు వచ్చింది. పొడువబడిన ఆ ప్రక్క గుండెకు దగ్గరగా ఉంటుంది. గుండె చెదిరిన వారిని బాగు చేసేవాడు మన ప్రభువే!

లూకా 4.18.



- ఆచార్య ఆరార్కే

# తగ్గింపు

**యే**సుప్రభువు ప్రజా రక్షకుడు ఆయనకు ప్రజలంటే ఎంతో ఆసక్తి, ప్రేమ. వారి మధ్యనే ఎక్కువ సమయం గడిపాడు. ఏడ్చేవారితో ఏడ్చాడు. నవ్వేవారితో నవ్వాడు. పెళ్ళిళ్ళకు వెళ్ళాడు. సమాధుల దగ్గర నిలచి చనిపోయిన ప్రియుల కోసం తన సంతాపం వెలిబుచ్చాడు. ఆయన ప్రజా భాషనే మాట్లాడాడు. అనగా ప్రజలతో తాను పూర్తిగా సంయుక్త పరచుకున్నాడు.

**అయితే మన సంగతి ఏమిటి?**

**మనం ప్రజలకు ఎంత దగ్గరగా ఉన్నామో!**
**మనభాషలో వైఖరిలో ప్రజలకు దూరమైపోతున్నామా!**
**వస్తువాహనాల కోసం ఎక్కువ సమయం గడుపుతున్నామా!**
**లేక ప్రజా జీవితంలోకి చొరవచేసుకొని వెళ్తున్నామా!**
**యేసు ప్రభువు లాంటి మనస్సు మనకు ఉండాలని కోరుతున్నామా?**

**వినయము**

ఫిలిప్పీ 2:5నుండి 11 వరకు యేసుప్రభువు యొక్క వైఖరిని మనము గుర్తించాలి. మనలో కక్ష సాధింపు మనస్తత్వం ఉండకూడదు. స్వాతిశయం నిషిద్ధం. వినయ మనస్కులమై ప్రజల మధ్య వ్యవహరించాలి. నేను అందరికంటే తక్కువ అనుకోవాలి గాని. ఎక్కువ అనుకొని విర్రవీగకూడదు, మిడిసిపడకూడదు. క్రీస్తు యేసుకు కలిగిన మనస్సు మనలోకి రావడానికి పరిశుద్ధాత్మ సహాయం చేస్తున్నాడు. యేసు పరలోకం నుండి దిగివచ్చాడు. పరలోకంలో ఏముందనుకున్నారు? అక్కడ ఎలా ఉంటుందనుకుంటాన్నారు? అక్కడ మహా మహిమ ఉంది. ప్రభావము నిండుకొని ఉంది. అక్కడ శాంతి, సమాధానం, సంతోషం ఉన్నాయి. యేసు ఆ మహిమలో తండ్రితో ఉన్నాడు. అక్కడ ఎంతో ఘనత అయనకు ఉంది. దేవదూతల పరిచర్యలు అనునిత్యము ఉన్నాయి. సింహాసనము మీదు ఆసీనుడై ఉన్నాడు మన యేసు. ఆయనను చూసి పరలోకమంతయు భయభక్తులతో నడుచుకుంటూ ఉంది. ఇప్పుడు అక్కడ నుండి అశాంతి, పాపము, దుఃఖము, చీకటియై యున్న ఈ లోకానికి మన కోసం



వెళ్ళవలసి వచ్చింది. వెళ్ళలంటే ఆ మహిమను, ప్రభావమును, తండ్రితో సహవాసాన్ని, సింహాసనాన్ని విడిచిపెట్టాలి. యేసు వాటన్నిటిని మనకోసం విడిచిపెట్టాడు. తండ్రి మాటకు విధేయత చూపించి విడిచిపెట్టకూడనవి మనకోసం విడిచిపెట్టాడు. సర్వాధికారి అయిన ఆయన అసలు ఏమి లేనివాడుగా దిగివచ్చాడు. ఎంత తగ్గించుకున్నాడో చూసారా.

**మనిషి హెచ్చింపు**

మనం ఎవరికైనా సాయం చేయాలంటే మన దగ్గరకు వస్తేనే గాని చేయి విదిలించము. పొరపాటున కూడా మన స్థాయి దిగకూడదని, మన హోదా తగ్గకుండా సాయం చేయాలని బెట్టుగా ఉంటాం. ఒక్క మెట్టుకూడా దిగి ఎవరికి సహాయం చేయము. యేసయ్య పరలోకంనుండి ఈ లోకానికి దిగిరావడానికి సమస్తాన్ని విడిచిపెట్టాడు. అన్ని మెట్టులు దిగి పూర్తిగా కిందకు వచ్చాడు. మన కోసం ఎంత తగ్గింపో! ఈ రోజున దేవుని దాసులం అంటూ దేవుని సేవ చేయాడానికి కూడా మెడ వంచకుండా తమకున్న స్థాయికంటే కొంచెం ఎక్కువ స్థాయిలోనే కూర్చొని సేవ జరిగించాలని ఆశిస్తున్నారు అనేకమంది. మరికొంతమందయితే సేవ ఎదుటివారికోసం కాదు గాని వారి పేరు ప్రఖ్యాతులు పెంచుకోవడం కోసం, ప్రజలలో పాపులారిటీ సంపాదించడం కోసం తగ్గింపును నటిస్తున్నారు.

**యేసు తగ్గింపు**

కాని నా యేసు తనకోసం కాదు, మనకోసం. సాదారణ ప్రజలకోసం తాను దేవుడై ఉండి పరలోకంలోనే కూర్చోలేదు. మనుష్యుడై ఈ లోకానికి వచ్చాడు. ప్రజా సేవకుడయ్యాడు తనను తాను రిక్తుడుగా చేసుకున్నాడు. తన తండ్రి చిత్తానికి సంపూర్ణ విధేయత చూపిన వాడై సిలువవేయబడి తనను తానే తగ్గించుకున్నాడు. అంతకంటే ఇంకా తగ్గించుకోవడం వీలుకాదు. అట్టడుగుకు దిగివచ్చాడు. ప్రజలతో




మమేకమై పోయాడు. గొర్రెపిల్లవలె మౌనముగా వధకు సిద్ధమై కలువరి లో యాగమయ్యాడు. ఈ రోజున ఆరోహణుడై పరలోకంలో ఉండికూడ మనవక్షాన తండ్రికి విజ్ఞావన చేస్తున్నాడు. పరిశుద్ధాత్మ ఇక్కడ ఉన్న మనలో యేసు మనస్సును యేసు సేవా దృక్పధాన్ని కలిగిస్తున్నాడు. ఈ రోజున మనం ఈ లోకంలో ఉన్నది యేసులాగా బ్రతకడానికి, ఆయన మనస్సును ఎరిగి మసులుకోవడానికి ఆయన రాకడ కొరకై సిద్ధపడడానికి మనము ఇక్కడ ఉన్నాము. ఈ లోకంలో మన ఉనికికి ప్రత్యేకమైన కారణం ఉంది. ఆయన వచ్చేలోపుగా ప్రజా జీవితంలోకి యేసును తీసుకురావాలి. యేసు ఉద్ధేశ్యాలను యేసు సౌశీల్యాన్ని మనం వ్యక్తం చేయాలి. లేకపోతే మన బతుకంతా దండగ. 1 పేతురు 2:9 ఇదే మాట అంటుంది. మనం ఎన్నిక అయిన వంశం. పరలోక రాజుకు చెందిన యాజకుల సమూహం. మనము పవిత్రజనం. దేవుని సొత్తయిన ప్రజలం. చీకటిలోనుంచి మనలను ఆయన తన అద్భుతమైన వెలుగులోకి పిలిచాడు. ఆ మాటకొస్తే మనము మునుపు చీకటి అయి ఉన్నాము. ఇప్పుడు ప్రభువునందు వెలుగుగా మారాము.

మనలను పిలిచిన యేసుయొక్క ఉత్తమ గుణాలను మనము చాటించాలి, ప్రకటించాలి. ప్రజల మధ్యకు వెళ్ళిపోవాలి. యేసులాగా జీవించాలి, ప్రవర్తించాలి, సేవ చేయాలి. మనము ఆయన రాజ్య పౌరులం ఆయన రాజ్యం కదిలించబడదు. నిశ్చలమైన రాజ్య పౌరులమై ఆత్మల సంపాదనలో మన జీవితాలను సార్ధకం చేసుకుందాం. ఆమేన్ ★



- డా॥ దేవ దండల

# సిలువ విలువ

ఏదేను వనంలో సైతాను ఆదాము హవ్వలను శోధించాడు. నిషేదించబడిన ఫలమును వారు తిన్నారు. తద్వారా లోకమంతటిని పాపములో ముంచారు. ***"ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరూ పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెను"*** *రోమా 5:12*

పాపము వలన క్రీస్తు సిలువ మనకు అవసరమయింది. క్రీస్తు సిలువ మరణము వలన అపవాదికి మరణ ఘాతకమయ్యింది. క్రీస్తును సిలువనుండి మరలించడానికి అరణ్యములో ఆయనను అపవాది శోధించింది. మత్తయి 4:1-13. కాని అది నిష్ప్రయోజనమయింది. ఆత్మను రక్షించే శక్తి సిలువలో వుందని అపవాదికి తెలుసు. అందువల్లనే మానవులను క్రీస్తునుండి దూరం చేయాలని సైతాను ప్రయత్నిస్తుంటాడు. ఎవరిని మ్రింగుదునా అని గర్జించు సింహమువలె వెదుకుచూ తిరుగుతుంటాడు. 1 పేతురు 5:8

యూదులు క్రీస్తును మేకులతో కొట్టారు. వారే స్వయంగా ఆ పని చేయలేదు. వారికోరిక మేరకు రోమీయులు యేసును సిలువ వేసారు. పిలాతు తన చేతులు కడుగుకొని యేసయ్య నిర్ధోషియని ప్రకటించాడు. ***"అందుకు ప్రజలు - వాని రక్తము మా మీదను, మా పిల్లల మీదను ఉండునుగాక" అని అన్నారు."*** మత్తయి 27:23.

అ.కార్య 2:23 లో ***"దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యత్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన ఈయనను మీరు దుష్టుల చేత సిలువ వేయించి చంపితిరి".*** అని పేతురు యూదులకు తెలియపర్చాడు. ***"మీరు జీవాధిపతిని చంపితిరి గాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను"*** అపో 3:15.

మన పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసుకొనెను. 1 పేతురు 2:24.జగదుత్పత్తి మొదలుకోని వధింపబడిన గొఱ్ఱెపిల్ల ఆయనే. ఆయన చేయవలసిందేమిటో ఆయన



ఎరుగును. యోహాను 10:17-18లో **"నేను మరల తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను. ఇందువలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు. ఎవడును నా ప్రాణమును తీసికొనడు. నా అంతట నేనే దానిని పెట్టుచున్నాను."**

### న్యాయపీఠాలు

మన ప్రియ యేసయ్య బుద్ధిపూర్వకంగా, యిష్టపూర్వకంగా, సిలువపై మన పాపముల నిమిత్తం బలి అయ్యారు. మూడు న్యాయపీఠల ఎదుట యేసయ్యను నేరస్థునిగా నిలువ బెట్టారు. ముద్దాయి పక్షంగా వాదించడానికి సాహసం కలిగిన వారెవ్వరూ లేకపోగా మొట్ట మొదటిగా ఆయనను మత దృష్ట్యా విమర్శించారు. తాను దేవుని కుమారుడనని చెప్పుకున్నందుకు, పాపములు క్షమించే అధికారం వుందని చెప్పినందుకు ఆయనను దైవ ద్రోహి అని మరణానికి పాత్రుడని తీర్మానించారు.

ఆ తరువాత రాజైన హేరోదు ఎదుట ఆయనను నిలువబెట్టి తానొక రాజునని చెప్పుకుంటూ రాజ ద్రోహం చేశాడన్న కక్ష్యతో మరణమే ఆయనకు ప్రతి ఫలమని నిర్ణయించారు.

రోమా రాష్ట్రపతి పిలాతు ఎదుట ఆయనను రెండు సార్లు నిలువబెట్టి చక్రవర్తికి పన్ను కట్టవద్దన్నాడని, ప్రభుత్వానికి విరోధంగా ప్రజలలో విప్లవాన్ని లేపుతున్నాడని నేరం మోపుతూ, యేసునకు మరణ శిక్ష విధించేలా ఆ అధికారి పై ఒత్తిడి చేసి తమ పంతాన్ని నెగ్గించుకున్నారు.

యేసయ్య జీవితామే ఒక సజీవ యజ్ఞం. ఆయన పవిత్ర దేహము ఓ బలిపీఠము ఆయన ఆత్మ నిత్యమైన బలి. పావులైన మానవులు ఆక్రమించుకున్న ఈ భూమి మీద ఎలా బ్రతకాలో చివరకు పక్షులకు గూడ తెలుసు. మానవ కుతంత్రానికి అపురూపంగా నక్కలు వ్యవహరించు కొంటున్నాయి. పరిశుద్ధుడైన దేవునికి ఈ పాప ప్రపంచములో చోటులేక పోయింది. అందుకే ఓ మహా భక్తుడన్నాడు **"అవును ప్రభూ! నీవు తల వాల్చి విశ్రమించడానికి సిలువ తప్ప వేరొక తావును ఈ ప్రపంచం నీకు యివ్వలేక పోయింది".**

మానవ దృక్కోణం నుంచి చూస్తే యేసయ్యను సిలువ వేసి చంపింది మానవులే. దేవుని దృక్పథంలో చూస్తే ఈ కార్యాన్ని చేసింది దేవుడే. "పాపము యొక్క జీతం మరణం" అనే దేవోక్తి యిలా నెరవేరింది.

### సిలువ భోధించే సత్యాలు

**1) దేవుడు అనుగ్రహించిన పాపక్షమాపణ.**

పాపి స్థానంలో పరిశుద్ధుడు మరణించి ఆ మరణంలో పాప శాపాన్ని పరిహరించి నీతి జీవితానికి అంకురార్పణ చేశాడు. పాపం నుండి విముక్తి కలిగించిన ఈ సిలువే నీతిని పాటించడానికి శక్తిని ప్రసాదిస్తుంది. సిలువ ఒక యజ్ఞమే కాదు. అది మహా యోగం.

**2) సిలువ సందేశం - క్షమానుభవం.**

లోకంలో అవినీతి పెరిగిపోతుంది. దౌష్ట్యం సింహాసనమెక్కి నీతిని సిలువవేస్తున్న రోజులివి. సిలువలో ప్రత్యక్షమైన నిస్వార్ధ ప్రేమ మానవ జాతికి ధృవతార. కాని మనమంతా సిలువ ప్రేమను అలవర్చుకొని ఆచరించాలి. కష్టాల్లో వున్న అభాగ్యుల కన్నీరు తుడవాలి. పాప సంద్రంలో మునిగి పోతున్న వారిని క్షమా సువార్తతో యేసయ్య ప్రేమను ప్రకటిస్తూ, మనం చేసే ప్రతి ప్రేమ ప్రయత్నం సిలువ శక్తిని ఆస్వాధించేలా ప్రయత్నించాలి.

**3) సిలువ నేర్పించే మూడవ గుణం క్షమాగుణం.**

క్రీస్తు సిలువ క్షమా సంపదకు పుట్టినిల్లు, **"తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించు"** అని యేసయ్య చేసిన ప్రార్ధన లోకాన్ని జయించిన మహా ఆయుధం.

ఆయన మన హృదయాలలో మార్పురావాలని, హృదయపరివర్తన కోసం సిలువలో బలియై ప్రాణ దానం చేశాడు. సజీవుడైన దేవుడు మన ఆరాధ్యదైవం అదే మన విశ్వాసపు కిరీటం. దైవాశీస్సులు ★



పాస్టర్ యం.ఉదయ్‌కుమార్

# సిలువను మోసిన క్రీస్తు

## సిలువ ఎలా ఉనికిలోనికి వచ్చింది?

క్రీ॥పూ॥ 165 సం॥లో రోమా దేశ పరిపాలకుడు ఏంటియోకస్ ఎపిఫేన్స్ ఈ సిలువ శిక్షను ప్రవేశపెట్టాడు. రోమా దేశ చట్టంలో నీచమైన నేరస్థునికి వేసే శిక్ష. ఇందులో రెండు కొయ్యలు ఉంటాయి. ఒకటి నిలువు కొయ్య, రెండవది అడ్డుకొయ్య ఈ రెంటిని జతచేసి తయారు చేస్తారు. మూడు రకాల ఆకారాలతో యివి తయారుచేస్తారు. ఒకటి ఇంగ్లీషు అక్షరం (**X**) ఎక్స్ ఆకారంలో, రెండవది టి(**T**) ఆకారంలో, మూడవది ప్లస్ (**+**) ఆకారంలో నిలువ కొయ్య పొడవుగా ఉంచి తయారు చేసేవారు. మూడవది ఇంచుమించు ప్లస్ ఆకారంలో వున్న సిలువను యేసయ్యకు ఉపయోగించారు.

**2.సిలువను గూర్చిన అర్థములు**

ఎ) పరిశుద్ధ పౌలు భక్తుడు గలతీ 2:20లో సిలువ అంటే అహంకారమును చంపుకొనుట అని వివరించాడు. “నేను కాను” “**X**” అని, నిలువ కొయ్య “నేను” అయితే, అడ్డుకొయ్య “కాను” అని అర్థమిస్తుంది.

బి) బాప్తీస్మమిచ్చు యోహాను “లోకులందరి పాపము మోయుట కోసమని” వివరించాడు. యోహాను 1:29

సి) పాతనిబంధన ప్రకారం మోషే కర్ర సత్యం, ఆహరోను కర్ర కృప, ఈ రెంటి కలయికయే “క్రీస్తు కృపా సత్య సంపూర్ణుడని తెలియజేస్తుంది”. యోహాను 1:14

**3. సిలువలో ఆధ్యాత్మిక వివరాలు:**

ఎ) క్రీస్తుతో సిలువ వేయబడుట. గలతీ 2:20

బి) శరీరమును దాని యిచ్ఛలతో సిలువవేయుట. గలతి 5:24

సి) లోకముతో సిలువ వేయబడుట. గలతి 6:14

డి) ప్రాచీన స్వభావపు సిలువ. రోమా 6:6

ఇ) తన్నుతాను ఉపేక్షించుకొని మోసే సిలువ. లూకా 9:23

**4. సిలువలో ఏడు శ్రమలు:**

ఎ) అవమానం: ముఖముపైన ఉమ్మివేసి, బట్టలు తీసి అవమానించారు.



బి) ముండ్ల కిరీటం: తలలో ముండ్లు దిగబడ్డాయి.

సి) కొరడా: శరీరమంతా, మాంస కండరాలు చీలిపోయాయి.

డి) మేకులు: పొడవైన, బలమైన, దళసరియైన మేకులతో కాళ్ళకు, చేతులకు కొట్టారు.

ఇ) ఈటె: ప్రక్కలో పొడిచారు.

ఎఫ్) రెండు కొయ్యలు: దళసరివి, అతి బరువైనవి ఆయన మోసారు.

జి) చేదు: భరించలేని విషములాంటి చేదు ఆయనకు దాహమైనపుడు త్రాగించారు.

**5. సంఖ్యాపరంగా అద్భుతమైన నిజాలు**

ఎ) ఒకే మరణం ఇది సాటి లేనిది. ఎవరికీ ఇలాంటి మరణం లేదు.

బి) ఇద్దరు దొంగలు ఓ దొంగ పరలోక రాజ్యాన్ని పొందాడు. జైలునుండి బరబ్బా విడుదల పొందాడు.

సి) మూడు సార్లు సిలువ మోస్తూ యేసయ్య క్రిందపడి పోయారు.

డి) నాలుగు అద్భుతాలు

1.తెర చినిగింది

2.చీకటి కమ్మింది

3.సమాధులు తెరువబడి పరిశుద్ధులు లేచారు.

4.భూకంపము వచ్చింది

ఇ) పంచగాయాలు తలలో, కాళ్ళకు, చేతులకు, ప్రక్కలో బల్లెపు పోటు.

ఎఫ్) ఆరుగంటలు ఉదయం 9గం॥ నుండి సాయంత్రం 3 గం॥వరకు సిలువలో వ్రేలాడారు.

జి) ఏడు మాటలు పలికారు

**6. ఏడు పలుకుల్లో వున్న అర్థాలు**

***1.క్షమాపణ***

తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు. లూకా 23:24

***2.వాగ్దానం***

నేడు నీవు నాతో కూడ పరదైసులో వుందువు. లూకా 23:43

***3.బాధ్యత***

అమ్మా, ఇదిగో నీ కుమారుడు. యోహాను 19:26

***4.ఆవేదన***

నా దేవా, నా దేవా నన్నేల చేయి విడిచితివి. మత్తయి 27:46

***5.భారం***

దప్పిగొనుచున్నాను. యోహాను 19:28

***6. సంపూర్ణత***

సమాప్తమైనది. లూకా 23:46

***7. సమర్పణ***

తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను. లూకా 23:46

**7.ఏడు ఆశీర్వాదాలు**

***1. సంధి***

దేవునికి, మానవునికి సంబంధం కలిసింది. కొలస్సీ 1:19

***2. సమాధానం***

దేవునికి, మానవునికి సమాధానం కలిగింది. కొలస్సీ 1:20; ఎఫెసీ 2:16

***3. జయము***

జయోత్సాహం మనకు చేసాడు. కొలస్సీ 2:15

***4. క్షమాపణ***

మనందరికీ పాప క్షమాపణ కలిగింది. లూకా 23:34

***5. పరిశుద్ధత***

మనలను పరిశుద్ధులుగా చేసాడు. కొలస్సీ 1:22

***6. విలువ***

పాపులైన ప్రజలకు విలువ వచ్చింది. 1 కొరింథీ 6:20

***7. పరిశుద్ధ స్థలంలో ప్రవేశం***

ఆయన శరీరం అను తెర ద్వారా పరిశుద్ధ ఆలయంలో ప్రవేశం దొరికింది. హెబ్రీ 10:20

**మార్చి గ.ను.క జవాబులు**

**అడ్డం ▪**

1.గెత్సమనే 3.పట్టుకొనుము 7.మునిజి 9.చుక్కలు(తలక్రిందులు) 11.చిత్తమైతే 12.దాగును 14.కార్యము 15.జ్యేష్ఠ 16.పెనిమిటి 18.జారత్వము 20.లిఖింప 21.వంచెన 22.గగనము

**నిలువు ▪**

1.గెర్షోము 2.నేర్పు 4.కొమ్ములు 5.ముగించు 6.మహిమైశ్వర్యము 8.సిక్లగు 10.ప్రక్క (తలక్రిందులు) 12.దాచిపెట్టి 13.దుష్టత్వము 15.జేష్టత్వము 17.మిగిలిన 18.జామున 19.ముఖము



ఆర్.ఎలూజై

# ఆత్మబలం

బాప్తిస్మము పొందిన వెంటనే ఆత్మచేత అభిషిక్తుడే యేసు, అపవాది చేత శోధింపబడుటకు అరణ్యంలోనికి కొనిపోబడిన వృత్తాంతం మనకందరికీ చిరపరిచితమయ్యిందే. ప్రభువు తన పరిచర్యను ఇంకా ప్రారంభించక మునుపే ఎదుర్కొనిన ఈ అనుభవాలు ఆయన తన జీవితంలో ప్రప్రథమంగా జయించిన కఠిన పోరాటాలుగా పేర్కొనవచ్చు. నలువది దినములు, నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట, శారీరికంగా బహు బలహీనంగా ఉన్న ప్రభువును, అపవాది శోధించిన తీరు, ఆ సంఘటనలను అధ్యయనం చేసే వారెవరికైనా విస్మయాన్ని కలిగించక మానదు. అపవాది కలిగించిన ఈ మూడు శోధనలను గమనించండి. రాళ్ళను రొట్టెలుగా చేయాలనీ, దేవాలయపు శిఖరాన్నుంచి దూకి చూడాలనీ, అతడు చెప్పినట్లు చేసి లోక రాజ్యలన్నింటినీ తీసుకోవాలనీ, అతడు పలికిన ప్రగల్భాలు సాధారణ మానవులనయితే ఇట్టే బుట్టలో పడేస్తాయి గానీ ప్రభువు మాత్రం అత్యంత చాకచక్యంగా ఆ శోధనలను జయించి, మానవ మాత్రులమైన మనం కూడా అలాంటి శోధనలను జయించే విధానాలకు ఆనాడే నాంది పలికాడు.

నేటి శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం మనవ అవసరతలను గనుక వర్గీకరిస్తే, అందులో భౌతిక పరమైన (Physiological), క్షేమ సంబంధమైన (Safety & Security) మరియు గుర్తింపు (Recognitional) సంబంధిత అవసరతలే అత్యంత ప్రాముఖ్యమైనవిగా కనిపిస్తాయి.

## మొదటి శోధన

అందులో భౌతిక సంబంధమైన ఆహార, వస్త్రాది అవసరతల గురించే ఆలోచించండి. ఆ అవసరతలే గనుక తీరకుంటే మానవుడు బలహీనుడై పోతాడు. బహు దీనంగాను మారిపోతాడు. ఆకలితో అలమటించే వానికి పట్టెడన్నం కూడా దొరకకపోతే, శరీరమెంతగా తల్లడిల్లిపోతుందో, అనుభవించిన వానికే తెలుస్తుంది గానీ, ఊహల్లో విహరించేవానికి దాని అర్థమేంటో కనీసం ఆలోచనల అంచుల్లోనికి కూడా రాదనేది కఠోర సత్యం. అసలు ప్రపంచ సామ్యవాద సిద్ధాంతాలన్నీ ఆకలి కేకల్లోనుంచే జనించాయనేది చరిత్ర చెపుతూన్న సత్యం. 40 రోజులు రాత్రింబవళ్ళు ఉపవాసముండిన పిమ్మట,



ఆకలిగొనిన ఆయన వద్దకు వచ్చి, రాళ్ళను రొట్టెలుగా మార్చి ఆయన దేవుని కుమారుడేనని ఋజువు చేయ్యాలని శోధించడం ప్రారంభిచాడా శోధకుడు. ఓ వైపు ఆయన దైవత్వాన్ని సవాలు చేస్తూనే మరోవైపు శరీరపు సహజసిద్ధమైన ఆహారపు అవసరత వైపు ఆయనను ఆతృత పరచాలని ప్రయత్నించాడా అపవాది. అయితే అతడి కుటిలత్వాన్ని ఎరిగిన వాడై ఆ.. ఆలోచలను వమ్ము చేస్తూ భౌతిక పరమైన మొదటి శోధనను జయించాడు మన ప్రభువు.

## రెండవ శోధన

ఇక క్షేమ సంబంధిత విషయాలలో కలిగిన రెండవ శోధనను గూర్చి ఆలోచించండి. ఆకలి తీరితే ఆశావదం దానంతట అదే అంకురిస్తుంది. సఖజీవన, సురక్షిత (నివాస) పరమైన విధానాలను కాంక్షించే అవసరలు అడక్కుండానే ఆలోచనల్లో చేరిపోతాయి. ప్రభువుకు ఈ లోకంలో నిజంగా క్షేమముందో లేదో పరీక్షించుకోవాలన్నట్లు, 'నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకు' అంటూ ఆయనకు సవాలు విసిరిన శోధకునికి లేఖన భాగాలను ఉదహరిస్తూ ధీటుగా సమాధాన మిచ్చి, ఆ రెండవ శోధనను జయించాడు మన విభుడు యేసు.

## మూడవ శోధన

మరి మూడవ శోధన ఏ అవసరతల వర్గానికి చెందుతుందని అంటే, గుర్తింపు సంబంధితమేనని నిస్సందేహంగా చెప్పొచ్చు. గుర్తింపు అనేది బలీయమైంది. తోసిపుచ్చలేనిది. పిలిచి పీఠాన్ని ఎక్కిస్తానంటే వద్దనే వారెవ్వరూ ఉండరు ఈ లోకంలో. అసలు ఈ లోకాన్ని రక్షించవచ్చిన యేసు చేతుల్లోనే ఈ లోక రాజ్యాలన్నీ ఉంటే ఆయన పని ఎంత సుళువైపోతుంది! ఒక్కసారి జనులాయనను అధిపతిగా అంగీకరిస్తే, వారిని తన బోధనల చేత ప్రభావితం చేయడం ఎంత తేలికగా ఉంటుంది! అయితే ఎంతటి తేలికైన విషయమే అయినా, గుర్తింపు కోసం మానవుని కుండే క్షాంక్ష బలీయమైనదే అయినా, దేవునికి అణువంత వ్యతిరేకంగా ఉన్నా అది అనవసరమైనదేననే సత్యాన్ని మనకు తెలిపే విధంగా ఆ మూడవ శోధనను జయించాడు మన యేసు.

## విజయం

అయితే సంపూర్ణ మానవునిగా ఈ లోకంలో జీవించిన ప్రభువుకు ఆ శోధనలను అంత తేలిగ్గా జయించే బలమెక్కడి నుంచి వచ్చింది అంటే, ఆయన సిద్ధపాటులో నుంచేనని దైవగ్రంథం తేటగా తెలియజేస్తుంది. నలువది దినములు, నలువది రాత్రులు ఉపవాసముంటూ ఆయన ఆత్మచేత అరణ్యములో నడిపించబడి (లూకా 4:1) బలపరచబడ్డాడు. శోధనలను జయించిన తరువాత అపవాది ఆయనను విడిచి పోగా, ఇదిగో దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసారు. (మత్తయి 4:11) అప్పుడు యేసు ఆత్మ బలముతో గలిలయకు తిరిగి వెళ్ళెను. (లూకా 4:14) అని దైవగ్రంథంలో వ్రాయబడి ఉంది. ఆ విధంగా శోధనలతో పరీక్షించబడిన తరువాత, ప్రభువు మహిమ పరచబడ్డాడు.

ఈ వృత్తాంతంలో నుంచి మనకు అర్థమయ్యేదేంటంటే, శోధనలన్నీ సాధారణంగా మానవ అవసరతలలోనుంచే జనిస్తాయి. దైవత్వపు ఆలోచనలే ఆ శోధనలను అధిగమిస్తాయి. ఆ నడిపింపు కావాలంటే ఆత్మబలం పొందాలి. ఆత్మచే నడిపించబడేలా మనం సిద్ధపడాలి. సిద్ధపడిన జీవితం పరీక్షకు నిలుస్తుంది. మహిమను గెలుస్తుంది. మరో సిద్ధపాటుకు ఉత్తేజాన్నిస్తుంది.

## సిద్ధపాటు

అయితే సిద్ధపాటును గురించి మరింత అవగాహన కావాలి. ఈ మధ్యనే జపాన్ దేశాన్ని కబళించిన సునామీని జ్ఞాపకం చేసుకోండి. పసిఫిక్ మహా సముద్రగర్భంలో సంభవించిన భూకంపం రిక్టర్ స్కేలుపై 8.9 తీవ్రతను నమోదు చేసింది. తత్ఫలితంగా కలిగిన సునామీ, జపాన్ దేశపు పట్టణాన్ని ముంచేసి, ఆ దేశ భద్రతను ప్రశ్నార్థకం చేసేసింది. అయితే ఇలాంటి విపత్తులను ఎదుర్కోవడానికి ఆ దేశం సిద్ధంగా లేదా అంటే కాదనే సమాధానం వస్తుంది. 1994 సం॥ తరువాత జపాన్ దేశంలో భూకంపాలపై ఎంత అవగాహన కలిగించారంటే, ఒక స్కూలు పిల్లవాడు కూడా భూకంపం వస్తే ఏంచేయాలో

(తరువాయి 23వ పేజిలో)



శ్రీమతి యన్.లిల్లీభాస్కర్

# అమూల్య వాక్కు

**యే**సు సిలువపై వ్రేలాడుతూ పలికిన ఏడు అమూల్యమైన మాటల్లో మొదటి మాట ఆణిముత్యం లాంటిది. యేసు – ***తండ్రీ వీరేమీ చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను.***(లూకా 23: 34) ఇది యేసు సిలువలో వ్రేలాడుతూ మానవునిగా చేసిన ఉత్తమమైన ప్రార్థన. లోకంలో ఉన్న మానవులు చేసిన ప్రార్థనలన్నిటిలోను సాటిలేని ప్రార్థన. ఎందుకంటే తనను కొట్టి, తిట్టి, దూషించి, హింసించి, హేళనచేసి, ముఖముపై ఉమ్మివేసి, కొరడాలతో కొట్టి, బల్లెములతో పొడిచి, కాళ్ళలో, చేతుల్లో మేకులు గ్రుచ్చి, తలపై ముండ్ల కిరీటముపెట్టి, కళ్ళుమూసి ముఖముపై గుద్ది ఎవరు కొట్టారో చెప్పమంటూ అపహసిస్తూ, ఆ మార్గమున వెళ్ళేవారు తలలూపుచూ దేవాలయాన్ని పడగొట్టి మూడుదినాలలో కట్టువాడివి నిన్ను నీవే రక్షించుకోలేవా అని హేళన చేస్తూ, నీవు దేవుని కుమారుడవైతే నీవు సిలువ మీద నుండి దిగివచ్చి మమ్మల్ని కూడ రక్షించమని దొంగల చేత నిందించబడినపుడు ఈ చిన్న ప్రార్థన చేస్తూ తండ్రిని క్షమించమని ప్రార్థించాడు యేసయ్య.

ప్రవక్తల ప్రవచనాలు తెలియక యేసుని గుర్తించని శాస్త్రులు, స్వనీతిపరులైన పరిసయ్యులు, క్రీస్తు పునరుత్థానము గురించి నమ్మని సద్దూకయ్యులు, యూదుల రాజుని చెప్పినా నమ్మక యేసుని రాజద్రోహిగా చిత్రీకరించిన హేరోదీయులు, రోమా సామ్రాజ్యాన్ని స్థాపిస్తాడేమో అని భ్రమపడిన.. ప్రధానయాజకులు, మతనాయకులు, రాజకీయ అధికారులు, మాయమాటలు నమ్మిన అమాయకులు, రోమా సైనికాధికారులు, రాణువవారు, హేరోదు, పిలాతు, యేసుని సిలువ వేయమని కేకలు వేసిన వారందరిపై ఈ సిలువ వేసిన నేరము రాకుండా క్షమించమని తండ్రిని వేడుకున్నాడు. మరణదశలో ఉంటూ హింసించిన వారి కొరకు ప్రార్థించి మనకు మాదిరిగా నిలిచాడు. యేసు పలికిన ఈ మాటను, ఆయన చేసిన విజ్ఞాపన చూస్తుంటే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. దీన్ని బట్టి యేసు ఈ లోకానికి వచ్చింది ఇలా నశించిన వారిని రక్షించుటకే గాని శిక్షించుకు రాలేదని తెలుస్తుంది.

మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులైయుండునట్లు మీ శత్రువుల్ని ప్రేమించమని యేసు అంటున్నాడు. (మత్తయి 5 : 44) అంటే శిష్యులకు ఏది బోధించాడో అది సిలువలో వ్రేలాడుతూ కొన్ని క్షణాల్లో ప్రాణాలు విడిచిపెడుతున్న సమయంలో కూడా ఆచరణలో పెడుతున్నట్లు చూస్తున్నాము. ఎందుకంటే ఆధ్యాత్మిక రాజ్యానికి రారాజు ప్రేమామయుడైన ఆ యేసయ్యే. అందుకే ఈ మనుష్యుడు మాట్లాడినట్లు ఎవరు ఎన్నడూ మాట్లడలేదని బంట్రోతులు అన్నారు. (యోహాను 7 : 46) ఏ మానవుడు సహించలేని అవమానాన్ని యేసు భరించాడు.



దూషించబడి బదులు దూషించలేదు. శ్రమలను భవినన్తా వారిని బెదిరించలేదు. తండ్రీ నాకీ భాధను తీసెయ్యి అనలేదు. నన్ను హింసించు వారిని శిక్షించు అనలేదు. తాను నిర్దోషినని వాదించి భాధించినవారిపై కేసు పెట్టలేదు. మనమైతే కష్టాలలో ఉన్నపుడు ఎవరైన సానుభూతి చూపించి సాయపడితే బాగుండునని ఎదురు చూస్తుంటాము. కాని మన యేసు మాత్రం తనను హింసిస్తున్న వారిని క్షమించుమని తండ్రిని వేడుకున్నాడు. యేసు చేసిన ఈ చిన్న విజ్ఞాపనా ప్రార్ధన వలన యేసుని రక్షకుని గాను, త్వరలో రానైయున్న రారాజుగా విశ్వసించి, నిరీక్షణ గలవాడై ''యేసూ నీవు నీ రాజ్యముతో వచ్చునపుడు నన్ను జ్ఞాపకము చేసికోవూ'' అని వేడుకొన్నాడు కుడివైపున ఉన్న దొంగ, కాని యేసయ్యని దైవస్వభావము కలిగిన అభిషిక్తునిగా, ఇశ్రాయేలీయుల రాజుగా, రక్షకునిగా, ప్రభువుగా పేతురు తెలియపరచినా ఏ ఒక్కరూ గుర్తించలేదు. వారి హృదయాలు, మనోనేత్రాలు మూయబడ్డాయి. "మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఈ విషయం ఇశ్రాయేలు వంశమంతా రూఢిగా తెల్సికోవాలని యేసు శిష్యుడైన పేతురు తెలియజేసాడు. (అ.కార్య 2:36) అంటే ఎవరినైతే సిలువ వేసారో ఆ యేసయ్యనే వారి పాపముల నుండి విమోంచించే రక్షకునిగా, విమోచకునిగా చేసాడు తన తండ్రియైన దేవుడు. చూసారా యేసుని హింసించి, దూషించి, విసర్జించి, సిలువ వేసిన వారికి పేతురు తెచ్చిన ఆశ్చర్యకరమైన శుభవార్త ఇది. విసర్జించినది తలకు మూలరాయి అన్నట్లు ఎవరైతే లోకంలో తోటివారితో చిన్నచూపు చూపబడి తక్కువగా ఎంచబడతారో వారు యేసు సిలువమీద నుండి చూపిన ప్రేమను కలిగి ఉంటే అట్టివారు యేసయ్యవలె హెచ్చింపబడతారు. యేసు తన్నుతాను తగ్గించుకొని, తండ్రి చిత్తము నెరవేర్చినందునే అన్ని నామములకన్నా పైనామము ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పి 2:9) ఆనాటి నుండి నేటివరకు మానవులందరిని ప్రేమిస్తూ తండ్రి కుడిపార్శ్యమున కూర్చుని మధ్యవర్తిగా ఉంటూ మన పక్షంగా విజ్ఞాపన చేస్తున్నాడని మరువకూడదు. తనను హింసించిన వారిని క్షమించుట చేత ప్రేమసందేశముగాను, ఒక దొంగ మార్పుచెంది యేసుతో పాటు పరదైసులో ప్రశేశించుట చేత శుభ సందేశముగాను, ఆయనకున్న అనంతమైన ప్రేమ సిలువపై ఉండి కూడ మరణపర్యంతము వెల్లడి చేయుట చేత దివ్యసందేశముగాను గుర్తించాలి.

యేసు పలికిన మొదటి మాటలో తండ్రికుమారుల బంధము, క్షమ అనే దైవ లక్షణములు కన్పిస్తున్నాయి. దీన్ని బట్టి తండ్రి కుమారులు ఏకమైయున్నారని, తండ్రి స్వాస్థ్యములో కుమారునికి హక్కు ఉన్నదని తెలుస్తుంది. తనను ఎందరంగీకరించిరో వారందరికి అనగా తన నామమందు విశ్వాసముంచిన వారందరు దేవుని పిల్లలగుటకు ఆయన అధికారమిచ్చెను. (యోహాను 1:12) ఇది జీవగ్రంధమంతటిలో మానవులకు దేవుడిచ్చిన గొప్ప వాగ్దానము. ఇందులో ప్రాముఖ్యమైన సత్యముంది. మనుష్యులు సహజముగా దేవుని పిల్లలు కారు. దేవుడు మానవులను ఎంతో ప్రేమించి వారి దగ్గరకు వాక్కుగా, వెలుగుగా, రక్షకునిగా, విమోచకునిగా, ప్రాణదాతగా పంపబడిన యేసునందు నమ్మకముంచుట ద్వారానే దేవుని పిల్లలము కాగలము.

ప్రియులారా ఆఖరిగా ఈ లోక సంబంధమైన చట్టము నేరస్థులను బంధించి గద్దించి, శిక్షించి చెరసాలలో బందిస్తే మన ప్రియ రక్షకుడైన యేసయ్య మాత్రం అట్టివారిని క్షమించి, ప్రేమించి, తన సొత్తుగా చేసికొని తన రాజ్యానికి వారసులుగా చేయుటకు ఇష్టపడుచున్నాడు. అనేకుల పాపాల్ని భరినన్తా, నలుగగొట్టబడి, తృణీకరించబడి, విసర్జించబడి తిరుగబాటు చేసినవారి పక్షంగా విజ్ఞాపన చేసినట్టు క్రీస్తు పుట్టుకకు 500 సం॥ పూర్వమే ప్రవక్తయైన యెషయా తెలియజేసాడు. ప్రపంచమంతటిలో మానవ చరిత్రలో ఇంతవరకు ఎవరు ఎన్నడూ చేయని చేయజాలని రక్షణ కార్యాన్ని చేసినందుచేత గుడ్‌ఫ్రైడే అని పిలుస్తున్నారు ✶

చెబుతారా?

**స్పందన మీకు ఆశీర్వాద కారణంగా ఉన్నాదా? ఇతర విశ్వాసులకు దయచేసి పత్రికను పరిచయం చేయండి. మీ స్నేహితులకు, బంధువుల కోసం స్పందన చందా చెల్లించి స్పందనను వారికి బహుమతిగా ఇవ్వండి. పత్రిక మీకు నచ్చు లేదా? అయితే మాకు చెప్పండి!**



**ఆచార్య ఆరార్కె**

# ప్రకటన గ్రంథ
## పరమ సత్యాలు

(6)

ఇదిగో ఆయన మేఘారూఢుడై వస్తున్నాడు. ప్రతినేత్రము ఆయనను చూస్తుంది. ఆయనను పొడిచిన వారు చూస్తారు. భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకుంటారు, అనగా గుండెలు బాదుకుంటారు. అవును ఆమేన్! అల్ఫా ఒమేగా నేనే. వర్తమాన, భూత, భవిష్యత్ కాలములలో ఉండేవాడను నేనే అని సర్వాధికారి దేవుడు అయిన ప్రభువు సెలవిస్తున్నాడు. మీ సహోదరుడును, యేసును బట్టి కలిగే శ్రమలోను, రాజ్యములోను, సహనములోను పాలివాడనైన యోహాను అనే నేను దేవుని వాక్యము నిమిత్తము, యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తము పత్మాసు ద్వీపమందు పరవాసినయ్యాను.

### మేఘవాహనుడు

ప్రభువు దినమందు ఆత్మవశుడునై ఉండగా బూరధ్వని వంటి గొప్ప స్వరము నా వెనుక మాట్లాడటము విన్నాను. ఇది వినగా నాతో మాట్లాడుతున్న స్వరమేమిటో అని చూడటానికి అటుతిరిగాను. తిరుగగా యేడు సువర్ణ దీపస్థంభములను, ఆ దీపస్థంభముల మధ్య మనుష్యకుమారుని పోలిన ఒక వ్యక్తిని చూచాను. ఆయన తన పాదములమట్టుకు దిగుతున్న వస్త్రము ధరించుకొని, వక్షస్థలానికి బంగారు దట్టి కట్టుకొని ఉన్నాడు. ఆయన తల, తలవెంట్రుకలు తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగా ఉన్నాయి. ఆయన నేత్రములు అగ్ని జ్వాలలవలె ఉన్నాయి. ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరిసే అపరంజితో సమానమై ఉన్నాయి. ఆయన కంఠస్వరము విస్తార జలప్రవాహముల ధ్వనివలే ఉంది.

ప్రియ పాఠకులారా చూశారా! యేసు మేఘారూఢుడై వస్తున్నాడు. ఆయన ఒక వ్యక్తిగా, భౌతికంగా ప్రతిఒక్కరూ చూడగలిగేటట్లు వస్తాడు. ప్రతినేత్రము ఆయనను చూస్తుంది. సంఘమును తీసుకువెళతాడు. రహస్యమేమి లేదు, మర్మం కాదు అందరూ చూడగలరు. ఆయన రాజ్యము స్థాపించడానికి వచ్చినపుడు అందరూ చూస్తారు. అయితే ఆయన మొదట మధ్యకాశానికి వస్తాడు. సంఘం మధ్యాకాశానికి ఎత్తబడుతుంది. విశ్వాసులు ప్రభువును మధ్యకాశములో కలుసుకుంటారు. ప్రతినేత్రము


సింహాసనాసీనుడైన మహిమగల ప్రభువు

ఆయనను చూచేది ఎప్పుడు? ఆయన రాజ్యం స్థాపించడానికి వచ్చినప్పుడు. సంఘం ఎత్తబడేటప్పుడు ఆయన ఇక్కడకు రాడు. సంఘమే మధ్యకాశానికి పైకి వెళ్ళిపోతుంది. ఆయన వచ్చినపుడు రాజ్య సంస్థాపన సమయములో ప్రతి నేత్రము ఆయనను చూస్తుంది. భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకుంటారు. క్రీస్తును ఎరుగని భూజనులకు ఆయనను చూచినప్పుడు భయాందోళనలు కలుగుతాయి. వారు గుండెలు బాదుకుంటారు. క్రీస్తును తిరస్కరించిన లోక ప్రజలకు ఆయనను చూడడం ఎంతో మనస్తాపం. అయ్యో అయ్యో అంటూ గుండెలు బాదుకుంటారు. అవును అమేన్! "ప్రభూ నీ ప్రజలకైతే నీవు రావటం ఎంతో ఆనందం. ఆమేన్ అంటే నీవు రావాలి, రాజ్యం స్థాపించాలి" అనే స్వాగత వచనం, శుభవచనం. సత్య సాక్షి ఆమేన్ అనబడినవాడా రా స్వాగతం అంటున్నారు ఆయన ప్రజలు. రాజుగా, రాజాధిరాజువై రా ప్రభు! ఆమేన్!

## అల్ఫా ఒమేగ

"అల్ఫా ఓమేగా నేనే" గ్రీకు బాషలో మొదటి అక్షరం అల్ఫా చివరి అక్షరం ఒమేగా. అక్షరాల కలయిక వల్ల మాటలు ఏర్పడతాయి. మాటల సముదాయమే వాక్యం. యేసుక్రీస్తే వాక్యం అందుకే **'వాక్యం ఉన్నాడు'** అన్నాము, **'ఉన్నది'** అని కాదు. ఆయన సజీవ వాక్యం. అల్ఫా ఓమేగా. ఆయన శరీరం ధరించిన అక్షరం. తెలుగు బాషలో **'అ'** మొదటి అక్షరం, **'క్ష'** చివరి అక్షరం. పూర్తి ప్రత్యక్షం, ప్రత్యక్ష సమాచారం, సమాచార ప్రకటన ఆయనే. ఆయనను సమీపించాలంటే, ఆయనతో సహవాసం చేయాలంటే యేసు అనే అక్షర ప్రత్యక్షం మనకు కావాలి. హీబ్రూ బాషలో మొదటి అక్షరం **'అలేఫ్'** చివరి అక్షరం **'తవ్'**. యేసే **'అలేఫ్, తవ్'**. ఆది ఆయనే అంతము ఆయనే. యేసే బీజాక్షరం. అక్షయుడు. యేసు అనే రెండక్షరాల మధ్య దైవత్వమంతా ఉంది. ఎ నుండి జెడ్ వరకు అంతా యేసే. తండ్రి వద్దకు వెళ్ళాలంటే యేసు అనే దివ్యాక్షరం ద్వారా, కుమారుని ద్వారా వెళ్ళాల్సిందే. మాట్లాడాలంటే అక్షరాలు పలకాలి. దేవుడు కావాలంటే యేసు లేకుండా దేవుడు నీకు లేడు, అక్షరాలు రాకుండా మాటలు లేవు. దేవునికి స్తోత్రం. అల్ఫా వచ్చాడు, ఒమేగా రాబోతున్నాడు. ఆయన ఆది అంతము, మొదలు, చివర దేవుని మహా కార్యక్రమానికి యేసే ప్రారంభం, యేసే ముగింపు. **'వర్తమాన, భూత, భవిష్యత్ కాలములలో ఉండేవాడను నేనే, నేనే సర్వాధికారిని. ప్రభువును, దేవుడను, నిత్యుడను, శాశ్వతుడను'**. హెబ్రీ 13:8 అంటొంది. యేసుక్రీస్తు నిన్న నేడు ఒకే రీతిగా ఉన్నాడు. అవును యుగయుగములకు ఒకటే రీతిగా ఉంటాడు. కాలాన్ని స్థలాన్ని ఆవరించి ఉంటాడు. సర్వములో సర్వమైనవాడు. ప్రభువు సెలవిస్తున్నాడు. మాట్లాడుతున్నాడు. వర్తమాన కాలంలో మనకు సమకాలీనుడై మహిమాన్వితుడై ఉన్నాడు. భూతకాలంలో వచ్చిన రక్షకుడు. భవిష్యత్తులో సార్వభౌముడుగా రాబోతున్నాడు.

ప్రకటన 1:4 నుండి 8 వ వచనం వరకు యేసుక్రీస్తు, ఆయన విలేఖరి అయిన యోహాను మనకు అభినందనలు చెబుతున్నారు. గ్రంధారంభంలో మనకు శుభవచనాలు చెబుతున్నారు. ఈ వాక్యభాగం భావగాంభీర్యమై, అర్ధవంతమై మనల్ని ఆశీర్వదిస్తుంది. ప్రకటన గ్రంధానికి ఇది అవతారిక. యోహాను అనే నేను ప్రవానిని అని పరిచయం చేసుకుంటున్నాడు. మూడుసార్లు **'యోహాను అనే నేను'** అన్నాడు. ఈ గ్రంధం ముగింపులో రెండుసార్లు **'యోహాను అనే నేను'** అని చెప్పు కున్నాడు. యేసును బట్టి కలిగిన శ్రమలో పాలివాడను. ఇవి యోహానుకు కలిగిన వ్యక్తిగత శ్రమలు. రాబోయే మహాశ్రమల సంగతి కాదిది. నేను మీ సహోదరుణ్ణి. క్రీస్తుశకం 96వ సం॥లో రోమా చక్రవర్తి డొమిషియన్ అతను యోహానును పత్మసు ద్వీపములో నిర్బంధంలో ఉంచాడు. యోహాను ఎఫెసీ సంఘ కాపరి. మిగతా సంఘాలను పర్యవేక్షించాడు. యోహాను దేవుని వాక్యాన్ని ఎక్కువగా బోధించాడు. అందుకే అతనికి ఈ శ్రమలు వచ్చాయి. ఈ శ్రమలను గురించి యోహానుకు బాగా తెలుసు. నాటి సంఘము క్రైస్తవ శ్రమలను గురించి బాగా ఎరుగును. వారికి శ్రమలేవి క్రొత్తవి కావు. వారికి శ్రమలు ఆధ్యాత్మిక పరిశ్రమలు. మనం కూడా శ్రమల బడిలో ఎన్నో పాఠాలు నేర్చుకుంటాము. (సశేషం)

శ్రీమతి డా॥బి. శెల్మాశేఖర్

# మరణమైన మరణం

ఎక్కడ చూచిన, ఏ నోట విన్నా, ఏది చదివినా మరణ వార్త లేని విషయమే వుండదు. ప్రతి మనిషిని ప్రతిక్షణం పట్టి పీడించేది మరణభయం. ఈ మరణభయమే లేకుంటే జీవితమెంత హాయిగ వుంటుందో కదా! అందరిని తన పేరుతోనే భయకంపితులను చేసే మరణమెలా వచ్చింది? పాపము వలన వచ్చు జీతమే మరణము (రోమా 6:23). మన పాపములను మనము గ్రహించి ఒప్పుకొని పాప క్షమాపణ అనుభవం వుంటే మనకు మరణ భయము లేదు, రెండో మరణము లేదు.

## పాపము

పాపము ఎక్కడో లేదు. పాపమంటే ఏమిటో కాదు. ఆజ్ఞాతిక్రమమే పాపము (1 యోహాను 3:4). చేయకూడదని ఆజ్ఞ ఇచ్చిన వాటిని చేయడమే పాపము. దేవుడు సృష్టినంతటిని అందముగా సృష్టించి, ఆ సృష్టములు, సృష్టియంతటి మీద ఆది నరుడైన ఆదాముకు అధికారమిచ్చారు. కాని ఒక చెట్టును చూపించి మంచి చెడ్డల నిచ్చు ఈ వృక్షఫలములను తినకూడదు. నీవు వాటిని తిను దినమును నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించాడు. (ఆ.కాం 2:17). అయితే దేవుని రూపములో సృజింపబడిన ఆదాము, దేవుని ఆజ్ఞను తిరస్కరించి, దేవుని ఆజ్ఞను అతిక్రమించి ఆ వృక్షఫలములను తిని, పాపము చేసాడు. ప్రస్తుతదినాల్లో అందరము దైవాజ్ఞను తిరస్కరించి పాపము చేస్తున్నాము. ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకంలో ఏలాగు ప్రవేశించెనో ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెను (రోమా 5:12)

## విమోచన

అలా సంప్రాప్తించిన పాపమునుండి విముక్తి పొందుటకు ఎన్నో పక్షులను, పశువులను వధించారు. వాటిని వధించుట ద్వారా పాపవిముక్తి కలుగలేదు కనుక క్రీస్తు అను పస్కా పశువు వధింపబడెను. (1 కొరి 5:7) ఆయన తన పవిత్రమైన రక్తమును చిందించి మనలను మరణమనే పాపము నుండి విడిపించుటకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను (1 తిమోతి 2:6). మన అపరాధముల నిమిత్తము, మన పాపపు తలంపు, పాపపు చూపు, పాపపు క్రియల గురించి



క్రీస్తు ప్రభువు సిలువ శ్రమలు భరించి, ప్రాణత్యాగము చేశారు.

మరణచ్ఛాయలు గల దేశ నివాసులందరి మీద వెలుగు ప్రకాశించెను. (యోహాను 9:2) ఆ విధముగా మన అపరాధములచేతను, మన పాపము చేతను చచ్చినవారమైయుండగా, ఆయన మనలను క్రీస్తుతో కూడ బ్రతికించెను. (ఎఫెసి 2:1) మనవైతే ఆయన ప్రాణత్యాగాన్ని గ్రహించలేక మనం మంచివారము, నిష్కపటులము, పాపరహితులమని భావించి ఆనందించుచున్నాము. మన నిజస్థితిని, మ పాపములను గ్రహించలేని యెడల, జీవించచున్నామన్న పేరు మాత్రము ఉన్నది గాని, మనము మృతులమే (ప్రకటన 3:1)

### శ్రమలు

మరణించిన వారి జ్ఞాపకాలను స్మరిస్తూ ఎంతో దుఃఖిస్తాము గాన, జీవిత కాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకు (హెబ్రీ 2:15) క్రీస్తు వచ్చారని గ్రహించము. సిలువ శ్రమల కాలములో (అనగా లెంటు) ఎన్నో ఉవాసాలుంటాము. శుభకార్యాలు చేయుట అశుభమని అపోహపడతాము. అంతే గాని సిలువలో మన కొరకు శరీరాన్నంతటిని చీల్చి రక్తధారలు కారుతున్నా పాపుల విముక్తి కొరకే తండ్రిని వేడుకుంటూ కరుణ, క్షమతలు చూపెట్టిన ఆ యేసయ్య శ్రమలను తలపోయుచు, కన్నీటితో మన పాపరోగముల గురించి తగ్గింపు జీవితం జీవించాలని మరచిపోతుంటాము.

### ఓడిన సమాధి

క్రీస్తు చనిపోయి సమాధి చేయబడ్డారు. కాని ఆయన సమాధిని జయించి, మరణమును జయించి, ఓ మరణమా! నీ విజయమెక్కడ? ఓ మరణమా! నీ ముల్లెక్కడ (హోషెయ 13:14) అని ప్రశ్నించాడు. మరణమును, సమాధిని జయించి, చావును చంపేశారు. పాపవిముక్తి కలుగజేసారు. నేను మొదటివాడను కడపటివాడను, జీవించువాడను, మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నానని చెప్పుచున్నాడు. (ప్రక 1:18) మనమును క్రీస్తుతో కూడ చనిపోయినయెడల మృతులలో నుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు, మరణమునకు ఇక ఆయన మీద ప్రభుత్వము లేదనియు ఎరిగి ఆయనతో కూడ జీవించదమని నమ్ముచున్నాను. (రోమా 6:9) కనుక క్రీస్తుతో కూడ చనిపోయిన యెడల అనగా క్రీస్తుతో మన పాపస్థితిని గుర్తెరిగి, పాపమును చంపినయెడల క్రీస్తులో జీవించగలము.

### నిత్యజీవము

ఆది మానవుడైన ఆదాము ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను. (1 కొరి 15:21) మనకు మరణము తరువాత నిత్యజీవమున్నదని గుర్తెరిగి, తీర్పులో పాలు పొందాలనే భయము కలిగి, చావులేని జీవితమునకై త్వరపడుదాం. మన ప్రియులు ప్రభువునందు నిద్రించినట్లయితే వారిని పునరుత్థానములో నిత్యరాజ్యములో కలుసుకుంటామనే నిరీక్షణ కలిగియుందాము. కనుక మరణభీతిని వదిలి పునరుద్ధానుడైన క్రీస్తులో జీవిద్దాం. ఆ విధముగా మరణమైన మరణమును జయించుటకు, నిన్న నేడు రేపు ఏకరీతిగా వుండి సిలువలో మరణించి, సమాధి చేయబడి పునరుద్ధానుడై తిరిగి లేచిన క్రీస్తు దీవెనలు సదా మనకు తోడై యుందును గాక ★

## క్షంతవ్యులం

**గత కొన్ని నెలలుగా సర్కులేషన్ విషయంలో పాఠకులకు కొంత అసౌకర్యం కలిగింది. కొంత మందికి స్పందన పత్రిక క్రమంగా అందలేదు. చందాలు, కానుకలు పంపిన కొందరికి వెంటనే ఉత్తరాలు అందలేదు. కంప్యూటరు సాఫ్ట్‌వేర్‌లో తలెత్తిన సమస్యల మూలకంగా అలాజరిగింది. ఇప్పుడు కొత్త సాఫ్ట్‌వేర్ చేయించాము. అడ్రసులన్నీ అందులోనికి మారుస్తున్నాము. ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రభువు ఆత్మ సాయం కోసం మా కోసం ప్రార్థించాలని మనవి.**

– సర్కులేషన్ ఇన్‌చార్జ్

# 'విల్ పవర్' ను గెలిచి మనకిచ్చిన యేసయ్య

**లూకా 22.44 ఆయన వేదన పడి మరింత ఆతురముగా ప్రార్థన చేయగా ఆయన చెమట, నేల పడుచున్న గొప్ప రక్తబిందువుల వలె ఆయెను.**

సర్వలోక పాపాలను భరించటం, తండ్రి నుండి యెడబాటును సహించటం – గొప్పవేదన. అప్పుడు ఆయన ముఖము నుండి రక్తము చెమట వలె కారింది. చెప్పరాని వేదన, భయము ఒక మనిషిలో ఉన్నప్పుడు చర్మము క్రింద వుండే రక్తము ప్రవహించే నాళములు అక్షరాలా చిట్లి చెమట రంధ్రాలలో నుండి రక్తము వచ్చేస్తుందని వైద్యనిపుణులు చెబుతున్నారు.



యేసయ్య మన కోసం అనుభవించిన వేదన, చింత, బాధ, భయము అంతా ఇంతా కాదు. అది ఘోరమైన యాతన. 'నా చిత్తము కాదు నీ చిత్తమే సిద్ధించును గాక' అంటూ పూర్తి విధేయత కనపరచాడు మన ప్రభువు. తద్వారా కోల్పోయిన మన విల్ పవర్‌ను మరలా మనకందించాడు.

యేసయ్య మొట్టమొదట తన రక్తము కార్చింది గెత్సెమనే తోటలో... ఎందుకంటే ఆదాము మన అధికారాన్ని సైతానుకు ధారాదత్తం చేసింది మరో తోటలో – ఏదెనుతోట!

ఏదెను తోటలో దేవుని ఆజ్ఞకు అవిధేయుడై తన స్వంత చిత్తాన్ని జరిగించి దేవుని నుండి వేరై జీవించాడు. ఏదెను తోటలో ఆదాము దేవునికి అవిధేయుడైనప్పుడు ఏది మంచిదో దానిని చేయుటానికి మన స్వఇష్టాన్ని కోల్పోయాము.

మరో విధంగా చెప్పాలంటే, ఆదాము అన్నాడు – తండ్రీ నీ చిత్తము కాదు నా చిత్తమే సిద్ధించును గాక. ఆ క్షణంలో మానవుని స్వంత ఇష్టమంతా సైతానుకు సమర్పించాడు. స్వయాన్ని, స్వార్థాన్ని జరింగే సైతాను స్వభావంతో నిండిపోయి మసకబారిన మన చిత్తాన్ని యేసయ్య తన రక్తంతో తిరిగి విమోచించాడు.

'విమోచన' అంటే 'మనకు హక్కుగా గల స్థితికి మరలా తీసుకరాబడ్డాము. మన జీవితాలకు దేవుడు నిర్దేశించిన వాస్తవ ప్రణాళిక, ఉద్దేశ్యము. ఆదాము అవిధేయత వలన మన చిత్తాన్ని సైతానుకు లోబరచి, దేవుడు మన కోసం సిద్ధపరచిన మంచి విషయాలకు 'అవును' అని, సైతాను మనకు చేసే చెడ్డ విషయాలకు 'కాదు' అని చెప్పగలిగే సామర్థ్యాన్ని కోల్పోయాము.

ఏదైనా ఒక దురభ్యాసాన్ని మానుకోవాల్సి వచ్చినప్పుడు, "ఈ అలవాటును మానుకోవాలను కుంటున్నాను, నా చిత్తాన్ని చేయటానికి నాకు విల్‌పవర్ చాలటం లేదు. నేను చేయలేక పోతున్నాను", అంటాము.

కాని ఏదెను తోటలో కోల్పోయిన అధికారాన్ని "సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్దనుండి తొలగిపోనిమ్ము, అయిననూ నా చిత్తము కాదు నీ చిత్తమే సిద్ధించును గాక" (మత్తయి 26.3) అని చెప్పటం ద్వారా తిరిగి ఆ అధికారాన్ని గెలిచి మన కిచ్చాడు మన ప్రభువు. మొదటి ఆదాము దేవుని చిత్తాన్ని జరిగించటంలో తప్పిపోయాడు, అయితే యేసయ్య దేవుని చిత్తాన్ని జరిగించటానికి తన స్వ చిత్తాన్ని ఆయనకు లోబరిచి, సర్వ మానవాళికి దేవుని చిత్తాన్ని జరిగించటానికి అవకాశం కలిగించాడు.

బలహీనమైన మన చిత్తాలను యేసు రక్తం బలపరిచి, శక్తిని ప్రసాదిస్తున్నది. ప్రభువుకు మీ ఆత్మను తెరుస్తూ వుండగా ప్రతి దురభ్యాసాన్ని, మంచి తీర్మానాలు తీసుకోలేక పోతున్న మీ బలహీన స్వభావాన్ని, జయించే శక్తిని ప్రభువు మీకు ప్రసాదిస్తారు.

యేసు క్రీస్తు నిన్న, నేడు, నిరంతరమూ ఒకే రీతిగా ఉన్నాడు. విశ్వాసముతో ఆయన రక్తములో విశ్వాసముంచేవారందరికీ ఆయన స్వేచ్ఛను ప్రసాదిస్తుంది. ఆమేన్!

అత్యుత్తమ ఆత్మీయ క్రమశిక్షణ,
ఉన్నతస్థాయి బోధనతో కూడిన
క్రైస్తవ పరిచర్యా తర్ఫీదును అందించే అగ్రగామి

# థెరిస్మోస్ వేద విద్యాపీఠం

## (వికసిత పరిచర్యల విభాగం)

'వికసిత', డోర్ నెం. 5-6/2, కానూరు, విజయవాడ - 520 007.
ఫోన్స్ : 0866 - 3290993, 9848074663

నడుంకట్టి ఆత్మలపంట కోసి, సమకూర్చడానికి అకుంఠిత దీక్ష, పోరాటపటిమ మరియు సామర్ధ్యము గల పనివారిగా యువతీయువకులను సంసిద్ధపర్చాలనే లక్ష్యంతో విజయవాడలో "థెరిస్మోస్ వేద విద్యాపీఠం" నిర్వహించబడుచున్నది.

**విశిష్టతలు :**

- ఉత్తమ విద్యార్హతలతో పాటు బోధనా తలాంతులు, దీర్ఘకాల సేవ మరియు బోధనానుభవం కలిగి అనుక్షణం అందుబాటులో ఉంటూ విద్యార్థుల వ్యక్తిత్వ పురోభివృద్ధికి, ఆధ్యాత్మిక పరిణతికి నిరంతరం అంకిత భావంతో పరిశ్రమించే అధ్యాపక బృందం.
- ప్రేషిత (Missions) పరిచర్యాదృక్పథంతో కూడిన శిష్యత్వ శిక్షణ మరియు ఆరు నెలలు ఆచరణాత్మక తర్ఫీదు అవకాశం కల్పించడం.
- ప్రాథమిక ఆరోగ్య, శారీరక వ్యాయామం మరియు కంప్యూటర్ పరిజ్ఞానం నందు ప్రత్యేక శిక్షణ.
- విద్యార్థుల జ్ఞాన సముపార్జనకై విలువైన పుస్తకములతో కూడిన లైబ్రరీ.

అంకితభావం కల్గిన దంపతులకు
ప్రత్యేక అవకాశము
యువతులకు వివిధ వృత్తి కోర్సు
(టైలరింగ్, అల్లికలు, పెయింటింగ్
మరియు ఎంబ్రాయిడరీ)లలో
శిక్షణతోపాటు
ప్రత్యేక వసతి సౌకర్యము కలదు.

**ప్రవేశార్హతలు :**
నూతన జన్మానుభవము
పరిచర్యార్థమైన దేవుని పిలుపు, సమర్పణ
ఇంటర్మీడియట్, 10వ తరగతి
వయస్సు : 18 సం॥లు మరియు ఆపైన

కోర్సు వివరములు
**B.Th. :** బ్యాచిలర్ ఆఫ్ థియాలజీ (3సం॥)
**D.Th. :** డిప్లమో ఇన్ థియాలజీ (2సం॥)
బోధనా భాష : తెలుగు (ఇంగ్లీషు ప్రాధాన్యతతో)

**జూన్ 16, 2011 పునః ప్రారంభం.**
**20 నుండి 25 వరకు కోర్సు**
**అవగాహనా తరగతులు జరుగును.**




అప్లికేషన్ మరియు ఇతర వివరములకు రూ. 30/- పంపుచూ పై అడ్రసుకు వ్రాయండి.

**రెవ. స్టీవెన్ వీరపనేని** M.A.(Theo.), M.Div.
వ్యవస్థాపక అధ్యక్షులు

**రెవ. బేతు వివేక్** B.Th.
డీన్ ఆఫ్ అకడమిక్స్

స్త్రీల వసతి భవనం





పురుషుల వసతి భవనం

## యువ స్పందన



శ్రీమతి యం.సుజాత సమర్పణ్

# నిజమైన స్నేహితుడు

యౌవనస్థులమైన మనమంతా నేటిదినాల్లో కాలేజీకి వెళ్ళాలన్నా, చదవాలన్నా, బయటికి వెళ్ళినపుడు గాని ఖచ్చితంగా ఎవరో ఒకరు తోడు వుండాలని కోరుకుంటాం. ఫ్రెండ్స్ లేకుండా ఎవరూ వుండరు. ఫ్రెండ్‌షిప్‌కి ఎంతోవిలువనిచ్చే దినాలివి. కొంత వయస్సు వచ్చేసరికి తలిదండ్రుల కంటే, అక్కా చెల్లెళ్ళ కంటే, అన్నదమ్ములకంటే ఫ్రెండ్స్‌కే ఎక్కువ విలువ ఇస్తూ ఉంటారు. ఎన్నో సీక్రేట్స్ వారిరువురి మధ్య ఉంటాయి. ఎన్నో విషయాలు మనసు విప్పి చెప్పుకుంటూ వుంటారు. ఖరీదైన గిఫ్ట్స్ ఇచ్చుకుంటూ వుంటారు. డబ్బును, అనారోగ్య పరిస్థితుల్లో రక్తాన్ని, ఆహారాన్ని కూడా ఎంతో త్యాగం చేస్తుంటారు.

### హద్దులు

ఇవన్నీ మంచివే కాని ఎంతో హోరుతో గలగలా వచ్చే పెద్ద పెద్ద కెరటాలు దాని హద్దు వరకు పరిమితం, లేకపోతే సునామీ.

ఎన్నో వేల కి.మీ వేగంతో తనచుట్టూ తాను తిరిగుతూ సూర్యుని చుట్టూ తిరిగే భూమి తన కక్ష వరకే పరిమితం, లేకపోతే సూర్యుని అగ్నిలో మనం మలమలా మాడవలసిందే! అలానే యౌవనస్థులు వారి స్నేహాలకి కూడా హద్దులుండాలి, ఉంటాయి. అవి దాటితే ఘోర ప్రమాదాలకు దారి తీస్తాయి.

ఒక్కోసారి స్వార్ధపూరిత స్నేహాల్ని చూస్తుంటాం. అమాయకుల్ని చేసి ఇతరుల ఆస్థికోసమో, డబ్బు కోసమే స్నేహాలు చేయెచ్చు. మొదట అది నిజం అనుకొని స్నేహం చేసిన తరువాత నష్టపోయిన వారెందరినో మనం చూస్తున్నాం. విద్యార్థులుగా, యౌవనస్తులుగా మన స్నేహం ఎలా వుంది? ఎవరితో స్నేహం చేస్తున్నాం? మన స్నేహితులెవరు? వారి వలన మనం ఉన్నత విలువలవైపు వెళుతున్నామా? దిన దినం అధఃపాతాళంలోకి దిగిపోతున్నామా? ప్రశ్నించుకోవాలి!

"నీ స్నేహితుడు ఎవరో చెప్పు, నీ గురించి చెపుతాను" అని ఓ సామెత ఉంది. దుష్ట సాంగత్యము మంచి నడవడిని చెరుపును, అని బైబిలు బోధిస్తుంది. మంచి స్నేహానికి ఓ సూత్రం వుంది. దాన్నే "త్రీ క్యూబ్" అంటారు.

1. నీకు తెలియని ప్రాంతంలో ఏదైన క్యాంపస్ ఓ యౌవనస్థురాలు మరో యౌవనస్తునితో మాట్లాడవలసి వస్తే వేరొక యౌవనస్థురాలను వెంటబెట్టుకొని వెళ్ళి ఆ యౌవనస్థునితో మాట్లాడాలి.
2. కనీస దూరంలో నిలబడి మాట్లాడాలి.
3. ఇరువురు మాట్లాడుకునేటప్పుడు అక్కడ లేని మూడవ వ్యక్తి గురించి నెగిటివ్‌గా ఏమీ మాట్లాడకూడదు. అలాంటప్పుడు మన స్నేహంలో అపశృతులు రాకుండా ఉంటాయి.



**ఆకర్షణ**

యౌవనదశలోకి అడుగు పెట్టేసరికి శరీర పెరుగుదలలో ఎన్నో మార్పులు జరుగుతూ ఉంటుంది. బయట ప్రపంచంలో ఉన్న అనేక రకాలైన ఆకర్షణల ప్రభావం ఈ వయస్సుపై బడుతుంది. అలాంటప్పుడే శరీరాశల్లో పడిపోయే అవకాశాలు ఎక్కువ.

**దైవభయం**

ఈ సమయంలో దైవభయం కలిగిన తల్లిదండ్రులు బిడ్డలకు ఎన్నో విషయాలను బోధిస్తూ వున్నప్పుడు, దైవవాక్యానికి విధేయత చూపినపుడు దేవుని తమ హృదయంలోనికి ఆహ్వానించి తమ జీవితంపై దేవునికి అధికారం యిచ్చినపుడు తమ యౌవన దశను పవిత్రంగా దాటగలరు.

ఉదాహరణకు యేసేపు యౌవనస్థునిగా వున్నపుడు ఎన్నో శోధనలు తనలో వున్న దేవునికి భయపడి పాపము చేయకుండా వుండగలిగాడు. అలాగే దానియేలు వేరే దేశంలో బందీగా వుండి మంచి భోజన వసతులు, అవకాశాలు ఉన్నప్పటికి తన్ను అపవిత్ర పరచుకోకూడదని వాటిని ముట్టలేదు. వారి పవిత్రతకు, దైవభయముకు కృపగల దేవుడు వారిని రాజ్యాధికారులుగా, ప్రధాన మంత్రులుగా చేసాడు.

మా తల్లిగారు చిన్నతనం నుండి మాకు ఈ టీచింగ్స్ యిచ్చేవారు. అనవసరమైన మాటలు, నవ్వులు, వూరుకునే వారుకారు. రాత్రిపూట కుటుంబ ప్రార్ధనల్లో బాగా గద్దించి, బుద్ధి చెప్పేవారు. ఆ సమయంలో మాకు కోపం, పౌరుషం వచ్చేది. ఇలాంటి స్ట్రిక్ట్‌గా వున్న యింట్లో ఎందు పుట్టానా? ఒక సినిమా లేదు సంతోషం లేదని అనుకునే దాన్ని. కాని 30 సం॥రాల తరువాత ఇప్పుడు ఆ రోజుల్ని అప్పటి పరిస్థితుల్ను తలంచుకొని యౌవన జీవితాన్ని కాపాడిన దేవునికి వందనాలు చెల్లిస్తూ ఎప్పుడూ దైవభయం నేర్పిన మా తల్లిదండ్రులన బట్టి దేవుని స్తుతిస్తుంటాను.

**జయజీవితము**

యేసయ్యను మన జీవితాల్లో రక్షకునిగా కలిగివుంటే ఆయన నాతో ఉన్నాడు, నన్ను చూస్తున్నాడు అనే భయం మనలో ఉన్నప్పుడు ఆయనను నిజమైన స్నేహితునిగా అంగీకరించినపుడు మన చదువుల్లో, పరిక్షల్లో, ఉద్యోగాలలో, వివాహాలలో, జీవిత ముఖ్య సమయాలలో ఆయన మనకు మంచి జయజీవితాన్ని అనుగ్రహిస్తాడు.

**యేసుతో స్నేహం**

మనం మంచి ఫ్రెండ్స్‌ను కలిగి ఉన్నాం, అతనిలో ఏ లోపమూ లేదు, అతని కంటే మించి ఎవరూ ఇంత మంచి స్నేహితులు లేరు అని మనం అనుకోవచ్చు. అయితే అతని ప్రేమ, సహాయం అతను జీవించినంత కాలమే. అతను మరణించాక ఏమీ ఉండదు. అయితే నిజస్నేహితుడైన యేసయ్య మన కొరకు ఈ లోకంలోని అవసరతల కొరకే కాక, నిత్యజీవితాన్ని, చక్కని గృహాలను ఇవ్వడం కోసం మనందరి కోసం కల్వరి సిలువలో మన పాపముల నిమిత్తమై మరణించి, మరణాన్ని జయించి తిరిగి లేచి ప్రస్తుతం ఆయన ఆత్మరూపిగా మనలో జీవిస్తూ మనకు మంచి స్నేహితులుగా సహాయం చేయగలరు.

యేసయ్యతో స్నేహం చేసినంత కాలం మనం దినదినం వర్ధిల్లుతాం. ఇప్పుడే నీ స్నేహితునిగా నీ హృదయంలోకి ఆయనను ఆహ్వానించు. దేవుడు మిమ్మును దీవించును గాక ★

---

( 13వ పేజి తరువాయి)

తక్కున సమాధానం చెబుతాడు. ఇళ్ళు విడిచి బయట నిలబడడానికి వీలుగా విశాలమైన మైదానాలు జనసమ్మర్ధం గల ప్రతి ప్రాంతంలోనూ ఉన్నాయి. అంతేగాక చిన్న కుదుపులకే కుదేలైపోకుండా, భవనాలు స్ప్రింగు వ్యవస్థలతో నిర్మించబడ్డాయి. అంటే చిన్న కంపనాలకు భవనాలు ఊగుతాయే గానీ పడిపోవు. అయితే ఆపద మరో రూపంలో (సునామీ) వచ్చి వారి వ్యవస్థలను నిర్వీర్యం చేసేసింది. దేశభద్రతనూ, గుర్తింపునూ ప్రశ్నార్ధకం చేసేసింది. ఆ దేశాన్ని గూర్చి మనం తప్పక ప్రార్ధించాలి. అయితే గ్రహించవలసిన విషయమేంటంటే, మానవ సపంబంధమైన సిద్ధపాటు కొన్నిసార్లు సఫలమైనా అనేకసార్లు విఫలమే అవుతుంటుంది. అయితే దైవ సంబంధంగా నున్న సిద్ధపాటు విజయం వైపే మనలను పయనింపజేస్తుంది. ప్రభునితో నడిచేందుకు మన జీవితాలను శృతిచేస్తుంది. ఆ శృతి ఆయనకై అనంత కోటి భావాలను మధురంగా పలికిస్తుంది. అందుకే మనం సిద్ధపడాలి - పరీక్షింపబడాలి - మహిమపొందాలి - ఈ నిరంతర ప్రక్రియ అనునిత్యం మన జీవితాలలో కొనసాగుతూనే ఉండాలి. ఆమేన్.

శిక్షణ పొందండి !

శిష్యులనుగా చేయండి!!

# మరనాత వేద పాఠశాల - విశాఖ

**మరనాత విశ్వాస సమాజపు పరిచర్య**



దైవజనులు
శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారు

'దైవసేవ-దేశసేవ తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'

'వారు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?
ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?'
రోమా 10:14

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!!

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు దేవుని పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

**నిర్వహించు కోర్సు :** 1) **Diploma in Biblical Studies (D.B.S)** రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) **Bachelor of Theology (B.Th)** మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**అర్హతలు :-** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు

**వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.**

**భోజనము, వసతి : ఉచితం; బోధనా భాష : తెలుగు**

**స్త్రీలకు ప్రత్యేక వసతి**

## ప్రత్యేకతలు

విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

**ఏప్రియల్ 10 నుండి మే 20 వరకు 6 వారముల ప్రత్యేక వేసవి తరగతులు నిర్వహించబడును.**



**అప్లికేషన్ చేరవలసిన ఆఖరు తేది : 2011 జూన్ 10**



వివరములకు :
రెవ. **శిరిపురపు సైలస్ ప్రకాష్** M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, ఎ.ఎస్.ఆర్. నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949277334, 0891 - 2793296, 2504847

# ఆంధ్రప్రదేశ్ బైబిల్ కాలేజి

( ఎ థియాలాజికల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ అసెంబ్లీస్ ఆఫ్ గాడ్)
(ఎన్ అఫిలియేటెడ్ మెంబర్ ఆఫ్ ఆసియా థియాలాజికల్ అసోసియేషన్ - ఆటా)

## సమర్పణాపరులైన యువతీ యువకులకు సాటిలేని అవకాశం!

"వారు వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?" రోమా 10:14

దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించి, జన్మ కర్మ పాపాలతో బంధితులైయున్న సమస్త మానవులకు తన కుమారుడైన యేసుక్రీస్తు మరణ పునరుత్థానాల ద్వారా రక్షణ మార్గాన్ని ఏర్పాటు చేశాడు. ఈ సువార్తను ప్రజలు విని, గ్రహించి, అంగీకరించాలంటే ఆ సువార్తను గురించి చెప్పేవాళ్ళు ఉండాలి గదా! ఇందుకోసం దేవుడు మనుష్యులనే ఉపయోగించుకోవడానికి ఎంచుకొని, సమర్పణాపరులైన స్త్రీ పురుషులను పిలుస్తున్నాడు. దైవసేవార్థమైన ఈ పిలుపును పొంది, దానిని నెరవేర్చడానికి యువనదశకంటే మించిన దశ ఏముంటుంది? తన తరఫున నమ్మకంగా పనిచేసేవారిని దేవుడెన్నడూ నిరాశపర్చడు; వారికి ఏ మేలూ కొదవచేయడు. దైవసేవ చేయాలనే ఆశ, ఆయన పిలిచాడనే నిశ్చయత, ఆయన పనిపట్ల సమర్పణగల యువతీయువకులను తర్ఫీదు చేయాలనే దర్శనంతో, భారంతో ఆంధ్రప్రదేశ్ బైబిల్ కాలేజ్ 1989లో స్థాపించబడింది.

ప్రత్యేకతలు :

- దాదాపు వందేళ్ళ వయస్సున్న అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ సంస్కృతీ, సంప్రదాయం
- దశాబ్దాల సేవానుభవం, సామర్థ్యం, విద్యార్హతలున్న ఉపాధ్యాయ బృందం
- వేద విద్యాభ్యాసానికి సానుకూలమైన ప్రశాంత వాతావరణం, సదుపాయాలు గల సువిశాల ప్రాంగణం
- సుమారు ఆరువేల పుస్తకాలు, పత్రికలు గల చక్కని గ్రంథాలయం
- క్లాస్ రూం తర్ఫీదుతో పాటు తప్పని సరియైన పూర్తికాలపు ప్రాక్టికల్ పరిచర్యావకాశం
- భార్యా భర్తలకు, స్త్రీలకు ప్రత్యేక వసతి సౌకర్యాలు

| కోర్సుపేరు | మీడియం | కాలపరిమితి | విద్యార్హతలు |
|---|---|---|---|
| B.Th. | English | 3 Years | Intermediate/ PUC Pass |
| G.Th. | తెలుగు | 2+1 సం॥ | 10th క్లాస్ పాస్ |
| C.Th. | తెలుగు | 1 సం॥ | 10th ఫెయిల్, 10thలోపు |

మారు మనస్సు అనుభవం కలిగి, సంఘానికి క్రమంగా హాజరౌతూ, దేవుని పిలుపు కలిగి 18 సం॥ల వయస్సు నిండిన ఎవరైనా చేరడానికి అర్హులే. ఆసక్తిగలవారు దరఖాస్తు కొరకు మీ చిరునామాతో పాటు రూ. 100/- ఈ క్రింది అడ్రస్‌కు మనియార్డర్ చేయండి.

**ఎ.పి. బైబిల్ కాలేజి**

మియాపూర్ (పోస్టు), హైదరాబాద్ - 500 049. ఫోన్ : 9701534091
E-mail: apbc@rediffmail.com - Visit our website: www.apdsiag.org

## అమూల్య వాక్కులు

1. క్రీస్తు పునరుత్థానం వాగ్దానపు మొక్క. మన పునరుత్థానం నెరవేర్పుకు వికసించిన పువ్వు.
2. కాలనికి మరణం చివరి అధ్యాయమైనా నిత్యత్వానికి మాత్రం మొదటి అధ్యాయం.
3. మన స్వనీతిని బట్టి మనం రక్షణ సంపాదించుకోనగల్గితే క్రీస్తు దానిని మన కదించడానికి మరణించి వుండే వాడుకాడు.
4. కలువరి సిలువకు దేవుడు చేసిన ప్రేమ ప్రయాణంలో బెత్లెహేములోని పశువుల పాక మొదటి అడుగు.
5. క్రీస్తు గాయముల జ్ఞాపకము ఆయన వాక్కులకు మనలను లోబడునట్లు ప్రోత్సహించాలి.
6. క్రీస్తు సమాధిని తెరిచిన శక్తి పరిపూర్ణ జీవానికి తలుపు తీస్తుంది.
7. ఖాళీ సమాధి మన విశ్వాసానికి పునాది.
8. జీవాహారమైన క్రీస్తు ఒక్కడే మన ఆధ్మాత్మిక ఆకలిని తీర్చగలడు.
9. పరలోకంలో నా కొక స్థానం యివ్వడానికి యేసయ్య సిలువపై నా స్థానాన్ని తీసుకున్నాడు.
10. సజీవుడై వున్న యేసు రక్షకుడు మాత్రమే మరణిస్తూ వున్న లోకాన్ని విడిపించగలడు.
11. క్రైస్తవ ఐకమత్యం సిలువ వద్ద ప్రారంభమవుతుంది.
12. యేసయ్య మనకోసం మరణించాడని గుర్తు చేసుకుంటే మనం ఆయన కోరకు జీవించాలనే విషయం గుర్తుకు వస్తుంది.
13. క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకోవడం ద్వారా ఈ రోజుకు కావలసిన ధైర్యం, రేపటి కొరకైన నిరీక్షణ మనకు లభిస్తాయి.

- పాస్టర్ కె.జాన్‌మోజెస్

### మార్చి గ.ను.క ఆల్ కరెక్టు వ్రాసినవారి పేర్లు

జి.రిబ్కమ్మ–కలసపాడు, దీనమ్మటి.క్రిష్టోఫర్–హన్మకొండ, యమ్.నిర్మలాసుదీవ్‌రెడ్డి–కొండపల్లి, ఎ.నవమ్మ–పొదిలి, ఆర్.యమ్.విజయకుమారి–మదనపల్లి, యస్.రూతుఆమోసు–కనిగిరి, వి.భాగ్యలక్షి–విశాఖపట్నం, జి.నిర్మలాదేవదానం–నిడుబ్రోలు, పి.హుల్దామార్గరేట్–నెల్లూరు, రమణమ్మసోమయ్య–అనంతపురం, ఎ.మునిరాజు–కడప, శ్రీమతి జేన్‌ఆనంద్–డోన్, వి.యన్.ప్రభావతి–హైదరాబాదు, యు.యస్.పురుషోత్తం–ప్రొద్దుటూరు, టి.శాంతరత్నం–ఏలూరు, జె.శ్యామల–గుంటూరు, బి.కెంపురత్నకుమారి–వరంగల్, కె.కనకమ్మ–హన్మకొండ, కె.కనకమ్మ–హన్మకొండ, అంబుజ–హన్మకొండ, బి.కృపానందం–నరసాపురం, వై.మాణిక్యం–కంచికచర్ల, వై.శెశీల్య–కంచికచర్ల, వై.ఎస్తేరమ్మ–కంచికచర్ల, టి.సువర్ణరాజరత్నం–కడప, ఫెయిత్‌రాజమణి–మైలవరం, శ్రీమతి.సుశీలవెంకటరత్నం–హన్మకొండ, యస్.జాసన్‌మాథ్యూస్–ఒంగోలు, జె.సరోజిని–రాజమండ్రి, జె.స్వామినాథన్–కుప్పం, జె.రాజశ్రీచంద్రమణి–కుప్పం, మార్తాయేసుదాసు–జమ్మలమడుగు, స్వర్ణలతఏంజల్–కర్నూలు, వి.బ్యూలాజాన్‌బితోవెన్–గుత్తి, పి.యస్.భాగ్యవతమ్మ–గిద్దలూరు, భారతిదేవప్రియం–కడప, యమ్.రాజమ్మ–కడప, పి.జానకిజెసన్–కడప, యన్.అరుణకుమారి–గిద్దలూరు, యస్.చంద్రప్రభ–సింగరాయకొండ, రావిరాజమణి–బీమవరం, ఆర్.జయమ్మలాబాను–గుంతకల్, జి.పాల్–కలసపాడు, జె.యస్.మంజులిక–అనంతపురం, డి.సుందరరాజన్–కుప్పం, పి.జయలక్ష్మి–కాకినాడ, యస్.స్వర్ణలతజోనాతాన్–ఒంగోలు, జి.గ్రేసమ్మ–విశ్వాసపురం, జి.విమలాప్రభావతి–బద్వేల్, బి.సరోజని–గుంతకల్, కె.పి.రామన్న–నంద్యాల, శారావిజయకుమార్–విశాఖపట్నం, జె.జి.సుందరం–గొట్టిప్రోలు, పి.నయోమి–బెంగళూరు, జి.భారతిఆండ్రూస్–చింతగుంట్ల, పి.ఎలిజబెత్‌రాణి–గుంతకల్, సుశీలామనోహర్‌రాజ్–నంద్యాల, జి.యస్.సునీతారావు–బద్వేల్, జి.కె.యల్.సుగుణమ్మ–బద్వేల్, టి.శోభారాణి–హన్మకొండ, గ్రేస్‌రాజశేఖర్–హైదరాబాదు, యమ్.మనితాప్రభాకర్–విశ్వాసపురం, హెచ్.ఫ్లోరెన్సమ్మ–చిన్నదొర్నాల, కె.దేవకరుణడేవిడ్–అనంతపురం, బి.అశీర్వాదం–పిఠాపురం, జె.సౌందర్యకళ–పలమనేరు, యన్.సి.మనోహరమ్మ–అనంతపురం, యస్.సువేదమ్మ–ఎమ్మిగనూరు, డి.ప్రసాదు–రైల్వేకోడూరు, కె.సుధారాణి–అమ్మపాలెం, కె.మాణిక్యమ్మ–కర్నూలు, యన్.సత్యనారాయణ–విశాఖపట్నం, ఐ.రత్నమయ్య–నంద్యాల, జి.స్వర్ణలతసుందర్–కడప, యన్.యస్.యమ్.శిరోమణి–కర్నూలు, యమ్.దేవకృపషద్రకు–హన్మకొండ, వి.ఫ్లోరెన్స్‌చార్లెస్–కరీంనగర్, వై.మరియమ్మ–చెన్నై, డి.డి.డి.ఎ.మణి–విశాఖపట్నం, బి.ఎలీషారావు–గుడివాడ, బి.ఆనందకుమార్–హుబ్లీ, యన్.అంజయ్య–చినకాకాని, వై.పి.మేరీప్రమీల–హిందూపూర్, జి.సుధాకమల–భీమవరం, టి.సుగుణ–శాయంపేట, యస్.మేరీలారెన్స్–కాకినాడ, యన్.మార్తమ్మ–గుంతకల్, యన్.మార్తమ్మ–గుంతకల్లు, బి.అనీమేరి–హైదరాబాదు, కె.విమల–హైదరాబాదు, యన్.బి.ప్రభావతి–బేస్తవారిపేట, ఆర్.జి.సుశీలాఆండ్రూస్–పుంగనూరు, యస్.యఫ్.కస్తూరిభాయి–మదనపల్లి, ఆర్.రాజ్యలక్ష్మి–మంతెన, జి.ఎస్తేరు–అచ్చంపేట, ఎ.కె.జయమ్మలాబాను–అనంతపురం, యస్.యెహోషువ–ఒంగోలు, సి.హెచ్.కస్తూరిభాయి–చీరాల.

**ఒక తప్పుతో వ్రాసినవారు:** హెచ్.సరళమ్మ–గిద్దలూరు, జె.ప్రసాదరావు–రంపయెర్రపాలెం, పి.ఆశీర్వాదమ్మ–పూసపాటిరేగ,

# మరనాత వేద పాఠశాల -హైదరాబాదు

**Accredited by the Asia Theological Association (ATA)**

**Member - Christ for the Nations Association of Bible Schools, USA**

**Maranatha Veda Patasala - Hyderabad**



"...కోత విస్తారముగా ఉన్నది గాని పనివారు కొద్దిమందియే..." దైవ సేవకులుగా ఉండగోరువారికి తర్ఫీదు ఎంతో అవసరం, దేవుని సేవను మరింత పటిష్టంగా చేయుటకు తర్ఫీదు ఎంతో ఉపయోగ పడును. కనుక మీరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు.



Distance Education 1st Batch

| కోర్సు | విద్యార్హత | కాలము |
|---|---|---|
| B.Th. (E.M) Distance Education | - Inter pass and above | 3 - 6 Years |
| B.Th. | ఇంటర్ పాస్, ఆపైన | 3సం॥ |
| DBS | 10వ తరగతి పాస్, ఆపైన | 2సం॥ |
| CBS | 10వ తరగతిలోపు వారికి | 1సం॥ |

## తెలుగు/ఆంగ్ల మాధ్యములలో విద్యాబోధన





ఆసక్తి గల యువతీ యువకులు అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ నిమిత్తం **రూ.100/- M.O.** పంపి పొందగలరు.

## అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి



## ప్రత్యేకతలు

- సుశిక్షితులైన, అనుభవము గల ఉపాధ్యాయ బృందం
- సైద్ధాంతిక, ఆచరణాత్మక సబ్జెక్టుల సమన్వయం
- వ్యక్తిగత శ్రద్ధ, సలహా సహకారం
- యువతీ యువకులకు ప్రత్యేక వసతులు కలవు
- సువార్త క్యాంపుల ద్వారా పరిచర్యకు అవకాశం
- వేలాది పుస్తకములతో కూడిన లైబ్రరీ
- స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్స్‌లలో ప్రాథమిక శిక్షణ
- **వేదవిద్య పూర్తి చేసిన వారికి సంఘస్థాపన, సేవార్థమైన ప్రోత్సాహమివ్వబడును**

## అర్హతలు

- రక్షణానుభవము
- సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ
- దేవుని వాక్యమును నేర్చుకోవాలనే ఆసక్తి
- 18సం॥ల పైన వయస్సు గలవారు

**అప్లికేషన్లు మాకు చేరవలసిన ఆఖరు తేది జూన్ 4, 2011**

ఆసక్తి గల వారు వెంటనే స్పందించి, మమ్ము సంప్రదించి సీటు రిజర్వు చేసుకొనగలరు

**Director,**
**K. Nireekshana Kumar,**
**Maranatha Veda Patasala,**
**Raghavendra Nagar, Kukatpally,**
**Hyderabad 500072.**
**Ph. 98497 46464, 97041 65837**
**nireekshan@hotmail.com.**

డీన్,
మరనాత వేద పాఠశాల,
రాఘవేంద్రనగర్, కూకట్‌పల్లి,
హైదరాబాదు 500072.
ఫోన్స్: 92922 07825, 97041 65837
muraliswamy@hotmail.com

## ప్రసంగ వేదిక

ప్రభువును గురించిన ఏడు సాక్ష్యాలు

1. యూదా సాక్ష్యం. మత్తయి 22:4
2. పిలాతు భార్య సాక్ష్యం. మత్తయి 22:19
3. పిలాతు సాక్ష్యం. మత్తయి 22o24
4. హేరోదు సాక్ష్యం. లూకా 27:15
5. సిలువమీద దొంగ సాక్ష్యం. లూకా 23:41
6. శతాధిపతి సాక్ష్యం. మత్తయి 27:54
7. భక్త పేతురు సాక్ష్యం. 1పేతురు 2:22

కలువరి ఏడు అద్భుతాలు

1. పరలోకమునుండి ఒక దూత వచ్చి ప్రభువును బలపరచెను. (లూకా 22. 43 -45)
2. యూదా సైనికులు, బంట్రౌతులు వెనుకకు తగ్గి నేలమీద పడిరి (యోహాను 18. 3-6)
3. పేతురు అబద్ధమాడగానే కోడి మూడు సార్లు కూసింది. (యోహాను 13.36-38)
4. సిలువ వేత ద్వారా యేసు పొందిన మరణం( యోహాను 19. 23 -37)
5. ఆ దేశమందంతటా చీకటి కమ్మెను. (లూకా 23. 44-46, మత్తయి 27. 45-46, 50, మార్కు 15. 33, 37)
6. దేవాలయపు తెర రెండుగా చినిగెను.(మత్తయి 27. 50-51)
7. యేసు మరణించినపుడు భూమి కంపించింది. (మత్తయి 27. 51-54)

ఈ అద్భుతాలు నిన్ను ప్రభావితం చేస్తాయా?

1. యూదా, సమూహంలో ఏమార్పు లేదు, యేసును అప్పగించారు.
2. పేతురు పశ్చాత్తాప పడ్డాడు. మరణమయినా యేసుకోసం నమ్మకంగా జీవించాడు.
3. శతాధిపతి, తనతో ఉన్నవారు భయపడ్డారు, యేసు దేవుని కుమారుడని ఒప్పుకున్నారు.
4. చనిపోయిన అనేకమంది పరిశుద్ధులు మరలా బతికారు, అనేకమంది ఆశ్చర్యపడ్డారు
5. ఇంకా కొంత మంది యేసును, ఆయనను వెంబడించేవారిని కడతేర్చాలనే చూశారు.

## సర్క్యులేషన్ - కొత్త సాఫ్ట్ వేర్

దేవుని మహాకృపలో దాదాపు 25 వేలు ఖర్చు చేసి స్పందన అడ్రసుల కోసం కొత్త సాఫ్ట్‌వేర్ చేయించటానికి ప్రభువు కృప చూపారు. స్పందన చందాలు, కానుకలు పంపేటప్పుడు మీ సెల్ నెంబరు తెలియజేయండి. స్పందన కంప్యూటరులో మీరు పంపిన మొత్తం ఎంటర్ చేయగానే మీ సెల్‌ఫోన్‌కు యస్.యమ్.యస్ వచ్చేస్తుంది. వెంటనే మీరు పంపిన డబ్బు మాకందిందని మీకు తెలిసిపోతుంది.

కొత్త సాఫ్ట్‌వేర్‌లో చందాదారుల అడ్రసులన్నీ టైపు చేస్తున్నాము. వచ్చే నెల స్పందన కవరు మీద మీ అడ్రసు మరోసారి చెక్ చేయండి. అడ్రసులో మార్పు ఏదైనా వుంటే వెంటనే మీకు తెలియ జేయాలని మనవి. సర్క్యులేషన్‌లో సేవ చేసేవారి కోసం ప్రార్థించండి.

### ఫిబ్రవరి గ.ను.క జవాబులు

**అడ్డం ■**

1.కీర్తి 2.పుత్రుల 3.శిరస్సు 5.నలువది 7.గుడారము 8.ఆర్భాటము 13.సమ్మతి 14.సత్యము 15.దేవా 16.వాద్యము 20.రక్షణ 21.మడ్డి 23.ముఖము 24.పుష్టి 25.సర్వోన్నతుడు

**నిలువు ■**

1.కీర్తన 2.పునాది 3.శిఖరము 4.రక్తము 5.నత్త 6.వరద 8.ఆనవాలు 9.ముసలి 10.నెమ్మది 11.చేతి 12.నిత్యము 14.సన్నిధి 17.వృక్షము 18.గడ్డి 19.రోషము 22.దృష్టి

# MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)

**(A Theological Institute of Vision Natives)**

***Affiliated to Senate of Serampore College (SSC)***



**(Batch of 2010-2011)**

**Master's College of Theology (MCT), offers Theological Education under the ministry of *Vision Natives.* MCT trains nationals as Godly and Dynamic leaders to serve their nation. Medium of instruction is English. Courses begin in the third week of June every year. Dedicated men and women above 18 years may apply. Filled in applications are to reach by 15th May.**

**COURSES OFFERED**

| | | | |
|---|---|---|---|
| Bachelor of Divinity (B.D.) | Serampore Degree | 4 Years | Degree Passed from any Recognised University |
| Bachelor of Divinity (B.D.) | Serampore Degree | 5 Years | XII / Inter Passed (OR) Equivalent |
| Certificate of Theology (C.TH) | College Diploma | 2 Years | X Passed |
| Pre-Theology | College Certificate | 1 Years | X Passed |

For Application & Prospectus send Rs. 100/- M.O. or Demand Draft in favour of:

**Master's College of Theology**

Plot No 5-7, Kommadi Road, Madhurawada, Visakhapatnam-530 041,
Andhra Pradesh, South India

Phone No : 0891- 2739803 & 2526342 e- mail : mctvizag@sify.com

# ప్రార్థన వేదిక

1. బ్రదర్.కె.పరమానందంగారు - తెనాలి
కుడికాలు(సయాటికా)నొప్పి నుండి స్వస్థత కోసం
2. బి.హెప్సిమార్టిన్ - కడప
ఇంటి నిర్మాణం కోసం
3. బి.రాజారావు - గుంటూరు
అశోక్‌బాబు ఉద్యోగం, దిలీప్‌కుమార్ కోసం
4. కె.యస్.లలితభాయి - కడప
భర్త ఆరోగ్యం, విశాలి వివాహం కోసం
5. కె.ఆనంద్‌ప్రేమరాజ్ - హైదరాబాదు
సుశీల, ఐజక్ చదువుల కోసం
6. యస్.శారాభాయి - రాజమండ్రి
మూడవ కుమారుడు మానసిక ఆరోగ్యం కోసం
7. వి.విఠల్‌రావు - గుంటూరు
మనమ సంతానం కోసం
8. డి.పి.ఎలిజబెత్‌రాణి - కడప
తండ్రికి ఆయాసమునుండి స్వస్థత కోసం
9. ఆర్.సుధారాణి - రాజోలు
రాజు, సుధా ఉద్యోగాల కోసం
10. ఆర్.వెంకయ్య - నెల్లూరు
అనారోగ్యం నుండి స్వస్థత కోసం
11. పి.మాణిక్యం - విశాఖపట్నం
కంటి చూపు బాగు కోసం
12. పి.మేరీ - నరసాపురం
పాప పరీక్షలలో విజయం కోసం
13. వి.జె.రత్నం - నిడుబ్రోలు
జీవరత్నంగారి సంపూర్ణ ఆరోగ్యం కోసం
14. డి.సత్యం - నంద్యాల
అభినయ్, అభిలాష్ పరీక్షలలో విజయం కోసం
15. పి.రవికుమార్ - నిడుబ్రోలు
గర్భఫలం, తల్లిదండ్రులు, తమ్ముళ్ళ కోసం
16. పి.అహరోను - మద్దిపాడు
మూత్రపిండాల సమస్యనుండి స్వస్థత కోసం
17. యన్.లీలాభాస్కర్ - విశాఖపట్నం
అలేఖ్య పరీక్షలలో విజయం కోసం
18. పి.మేరీదాసు - మదనపల్లి
కడుపులో గడ్డ, షుగర్ నుండి స్వస్థత కోసం
19. యం.యస్.యన్.సౌమ్యజ్యోత్స్న - తిరుపతి
వివాహం, అవినాష్ పరీక్షలలో విజయం కోసం
20. పి.ఐజక్ - కర్నూలు
పరీక్షలు రాస్తున్న ఇద్దరు కుమార్తెలు, కుమారుడు కోసం
21. యమ్.రాజమణి - విజయవాడ
కుమార్తెల కుటుంబాలు, ఉద్యోగాల కోసం
22. బి.డేవిడ్ - కర్నూలు
కిరణ్‌కుమార్, సుచరితల గర్భఫలం కోసం
23. పి.దేవదానం - గుంటూరు
చర్చి నిర్మాణం కోసం
24. జి.అల్ఫామాణిక్‌రెడ్డి - మెదక్
నీతి, దయాకర్, స్పందన పరిక్షల కోసం
25. కె.రూతు - చీరాల
బిడ్డల ఆరోగ్యం, రక్షణ కోసం
26. జి.ఆనంద్‌కుమార్ - విశాకపట్నం
పెదబాబు ఎం.బి.బి.యస్ సీటు కోసం
27. జి.అన్నేజోసఫ్ - భువనేశ్వర్
ఏంజెల్, జాషువా పరీక్షల కోసం
28. యస్.ప్రసన్న - పాలకొల్లు
అన్నయ్య, చెల్లి చదువుల కోసం
29. పి.వెంకటరావు - కళ్ళ
విజయ యం.బి.బి.యస్ పరీక్షలలో విజయం కోసం
30. సి.హెచ్.సుబ్బయ్య - విశాఖపట్నం
సంపూర్ణ ఆరోగ్యం కొరకు

## మెదడుకు మేత

# 30+3+3 పరాక్రమ శాలురు

2 సమూ 23 అధ్యా

కూర్పు - పాస్టర్ పి.ప్రతాప్ కుమార్

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ష | ల్మె | న | బె | నా | యా | రు | లు | గా | ఇ | ది | స్సు | బ | వె |
| గా | రా | బీ | హ్బో | అ | హ్బో | లా | షై | య | డి | గా | ఇ | లె | తు |
| జె | ఈ | కు | బీ | మా | రు | ల్యా | బీ | ష్నె | అ | త్త | రే | త | హే |
| బ | లే | యె | హి | మె | అ | హీ | ఎ | స్రై | యి | యో | బే | బు | లే |
| గ | జ | మై | బు | హా | యి | ద్ద | హి | మ | హె | ము | ప | యో | బు |
| రు | ఎ | న్న | కా | మ | త్త | బ్బో | ను | ఎ | లీ | య | స్రై | బు | ద్ధ |
| జ | యి | ను | స | హా | వా | ము | జ్మా | తా | రై | ము | వా | లే | నీ |
| యా | ఊ | తా | ల్మో | రై | రై | ఈ | యా | ఎ | నా | యో | లె | బా | ట్టి |
| లి | మా | రి | ను | ఎ | బె | హ | కా | హీ | ము | యో | మై | గ్య | న |
| ఎ | నా | ము | యా | జ | నా | యె | న | బీ | అ | ఇ | ను | త్త | యో |
| సు | లీ | రా | యా | బా | యా | బు | ఇ | జ్మా | హి | ల్బో | ఎ | షే | యా |
| బె | లా | పె | ఏ | లీ | హి | యి | వె | స్సు | య | హె | బె | ఏ | షై |
| హ | నీ | కు | లె | గా | ఏ | తు | యి | బీ | ల్య | ష్నె | ఊ | యా | బీ |
| లు | జె | కు | త | టు | నా | ష | అ | త్త | బె | పా | బు | ను | అ |
| మ | హే | లె | బీ | అ | మ్మా | ల్హా | రా | తు | ఇ | య | ఎ | నా | లె |
| మ్మా | హి | శా | కు | గా | లు | ఈ | ను | తు | వె | లీ | ల్బో | ల్హా | న్న |
| బీ | ష | ఆ | ఆ | యె | రు | కా | లీ | ఆ | కా | ను | మ | ఎ | యి |

1. ఆశాహేలు (2సము23)
2. ఎలియాజరు
3. ఎల్హానాను
4. షమ్మా
5. ఎలీకా
6. హేలెస్సు
7. ఈరా
8. అబీయెజరు
9. మెబున్నయి
10. సల్మోను
11. మహరై
12. అబీషై
13. హేలేబు
14. ఇత్తయి
15. బెనాయా
16. హిద్దయి
17. అబీయల్బోను
18. అజ్మావెతు
19. ఎల్యహ్బా
20. యోనాతాను
21. షమ్మా
22. అహీయాము
23. ఎలీపెలెటు
24. బెనాయా
25. ఏలీయాము
26. హెస్రై
27. పయరై
28. ఇగాలు
29. బానీ
30. జెలెకు
31. నహరై
32. ఈరా
33. గారేబు
34. ఊరియా
35. యోవాబు
36. యోషేబెష్షెబెతును

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తిచేసిన గ.ను.క. లు ఏప్రిల్ 25లోపు, ఇతర రాష్ట్రాలవారు పత్రిక అందిన వారంలోగా మాకందేటట్లు పంపాలి.

పూర్తి చేసి పంపిన వారి పేరు.........................

స్పందన కోడ్ నంబరు ...............................

ఊరి పేరు ............................

## ఏప్రిల్ గళ్ళ నుడి కట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | ⊗ | 3 | | 4 | | ⊗ | 5 |
| | | ⊗ | ⊗ | | ⊗ | | ⊗ | 6 | |
| ⊗ | | ⊗ | 7 | | 8 | | | 9 | |
| 10 | 11 | | | | ⊗ | | ⊗ | | ⊗ |
| 12 | | ⊗ | | ⊗ | 13 | | ⊗ | 14 | |
| ⊗ | 15 | | ⊗ | 16 | | ⊗ | 17 | | ⊗ |
| 18 | | ⊗ | 19 | | | ⊗ | 20 | 21 | |
| | ⊗ | ⊗ | 22 | | | ⊗ | | 23 | |
| 24 | | | ⊗ | ⊗ | ⊗ | 25 | | | |
| 26 | | ⊗ | ⊗ | ⊗ | 27 | | 28 | | |

### (కీర్తనలు 100 - 150)

### అడ్డం

1. నరులు వట్టి - - - ని పోలియున్నారు.
3. దాని వలన నీవు నాకు - - - - పుట్టించియున్నావు.
8. నేను నీ - - - - - లను వెదకువాడను.
10. నీ - - - - - - కి విముఖుడవై యుండకుము.
12. ఫీనెహాసు లేచి - - జరిగింపగా ఆ తెగులు ఆగిపోయెను.
13. బండను చీల్చగా - - ఉబికి వచ్చింది.
14. వారు - - మైన దేశమును నిరాకరించిరి.
15. నీ ఆజ్ఞల - - ను చూచి నేను ఆనందించుచున్నాను.
16. శపించుట వానికి - - గనుక, అది వాని మీదకి వచ్చియున్నది.
17. యాకోబు - - దేశమందు పరదేశిగా నుండెను.
18. బాషాను రాజైన - - ను ఆయన హతము చేసెను.
19. యెహోవా తన కొరకు - - - ఏర్పరచుకొనెను.
20. యాత్రికుడనైన నేను నా - - లో పాటలు పాడుటకు...
21. ఆయన - - కార్యములారా, ఆయనను స్తుతించుడి.
22. - - - నొందిన రాజులను ఆయన హతము చేసెను.
23. నీవు నీ గుప్పిలిని విప్పి ప్రతి - - కోరికను తృప్తిపరచుచున్నావు.
24. - - - లో నుండియు, మరణాంధకారములో నుండి వారిని రప్పించెను.
25. నీ నోట నీవు సెలవిచ్చిన న్యాయవిధులన్నిటిని నా - - - - తో వివరించుదును.
26. వాని ఆస్తి అంతయు - - ల వారు ఆక్రమించుకొందురు గాక.
27. నరహంతకులారా నా - - నుండి తొలగిపోవుడి.
28. యౌవనులు కన్యలు, వృద్ధులు, - - -

### నిలువు

1. ఎండిన నేలను నీటి - - ల చోటుగాను ఆయన మార్చి..
2. నీ భోజనపు బల్లచుట్టు నీ - - - ఒలీవ మొక్కలవలె..
3. తనకు- - - గా మొఱ్ఱపెట్టు వారికందరికి యెహోవా సమీపముగా వున్నాడు.
4. జనులు నీ యందు భయభక్తులు నిలుపునట్లు నీ యొద్ద - - - - దొరుకును.
5. నీ - - - నా పాదములకు దీపము.
6. నీ మాటల మీద నేను - - పెట్టుకొని యున్నాను.
7. నీ - - - లు నిన్ను స్తుతించెదరు.
9. నీ భయము వలన నా - - - - వణకుచున్నది.
11. వాని బిడ్డలు దేశదిమ్మరులై - - మెత్తుదురు.
18. నీ బాణములు వేసి వారిని - - గొట్టుము.
20. ఆయన వాక్యము - - వేగముగా పరుగెత్తును.

# 'జయప్రకాష్, మునీరా'ల పరిశుద్ధ వివాహము





రెవ.విఆర్కే రెవ.ప్రాన్సిస్, డా॥దేవ, రెవ.ఎయస్ మూర్తి గార్లు




నవదంపతులకోసం దైవజనుల ప్రార్థనలు



వధూవరులచే పెళ్ళి ప్రమాణాలు
చేయిస్తున్న డా॥దేవ



గానాలాపన చేస్తోన్న పా॥యేసుపాదాలు బృందం



పాస్టర్ రావు కుమార్తె కోసం
ప్రార్థిస్తోన్న డా॥దేవ

సత్తెనపల్లి, షెకీనా ప్రార్దనామందిరం దైవసేవకులు పాస్టర్ విఆర్కే మూర్తి గారి కుమారుడు జయప్రకాశ్‌కు, మునీరాతో పరిశుద్ద వివాహం జరిగింది. వివాహ సందేశాన్ని రెవ. ఎయస్ మూర్తి గారు అందించగా వధూవరులతో వివాహప్రమాణాలు మన ఎడిటర్ డా॥ దేవ గారు చేయించారు. పాస్టర్ చదలవాడ ప్రాన్సిస్ గారు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సువార్త గాయకులు యేసుపాదాలు చక్కని గానాలాపన చేసి ప్రభువును మహిమపరిచారు. దైవజనులు, స్థానిక సంఘాల విశ్వాసులు ఎందరో పాల్గొన్నారు. దేవుని మహిమార్థమై వివాహం జరిగింది. దేవునికి స్తోత్రాలు.

RNI No: 32106/76 Regd No. VJ/057/2009-11
Licenced to post without pre-payment No. PMG/VJ/PWPP/21/2009-11

# మరనాత వేదపాఠశాల - విజయవాడ

## మరనాత విశ్వాస సమాజపు పరిచర్య

Member-Asia Theological Association



గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు
వ్యవస్థాపక అధ్యక్షులు



**COME WITH A VISION - GO WITH A MISSION** **సమర్పణతో రండి - సిద్ధపాటుతో వెళ్ళండి**

| కోర్సులు | కాలపరిమితి | విద్యార్హతలు | బోధననాభాష |
|---|---|---|---|
| B.Th | 3 సంవత్సరాలు | ఇంటర్ పాస్ | తెలుగు |
| D.B.S | 2 సంవత్సరాలు | 10వ తరగతి పాస్ | తెలుగు |
| C.B.S | 2 సంవత్సరాలు | 10వ తరగతి పాస్ | తెలుగు |

ఏదేని బైబిల్ కాలేజిలో
2 సంవత్సరాల కోర్సు ముగించుకున్న
వారికి B.Th 3వ సం॥లో
అవకాశం కల్పించబడును.

*ధరఖాస్తులు పంపవలసిన చివరి తేది జూన్ 5, 2011.

- వ్యక్తిగత శ్రద్ధ, సహకారము, సిద్ధాంత మరియు ఆచరణాత్మక సబ్జెక్టుల సమన్వయము.
- అభిషిక్తులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన
- దేవునితో అద్భుతమైన ఆరాధన, అనుభూతి మరియు మెళకువలు
- విద్యార్థినీ విద్యార్థులకు, వివాహితులకు ప్రత్యేక వసతి.
- శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి సమతూకమైన సమయ విభజన.
- శిక్షణానంతరం సేవచేయుటకు సలహా సహకారాలు అందించబడును.
- కంప్యూటర్, సంగీతము, ప్రత్యేకమైన library తరగతులు.
- Special Spoken English Classes.
- ATA Curriculum.

మరనాత వేసవి వేద శిబిరం ఏప్రిల్ 4 - మే 14 వరకు. సోమ-శుక్ర ఉ॥ 9 గం॥ - 1 గం॥ శిక్షణానంతరం సర్టిఫికెట్ ఇవ్వబడును



Rev A. Viswa Prasad

మరనాత వేదపాఠశాల, విజయలక్ష్మి కాలని,
డోర్ నెం. 54-1-7/22, మహానాడు రోడ్, విజయవాడ-7
ఫోన్ : 0866-2542439, 2540898, 98669 44577
E-mail : mvpvja8@gmail.com

SPANDANA SPIRITUAL MONTHLY MAGAZINE
Founded by Achrya RRK MURTHY & Edited and published by Dr. DEVASAHAYAM DANDALA,
51-4-12, ESI Hospital Road, Gunadala, Vijayawada 520004, India. Ph. 949 011 3300 / 994 833 5222